ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఫిబ్రవరి 25, 2026 | సంపుటి - 22 | సంచిక 150 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## వీడిన 28 ఏళ్ల అజ్ఞాతం



- కాల్వపల్లి నుంచి రాష్ట్ర కమిటి కార్యదర్శిగా
- అంచెలంచెలుగా ఎదిగిన బడే చొక్కారావు
- డీజీపీ ఎదుట లొంగిపోయిన అగ్రనేత దామోదర్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ రాష్ట్రం నుంచి మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న అగ్రనేతల్లో ఒకరైన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ హైదరాబద్‌లోని డీజీపీ ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి వచ్చారు. 28ఏండ్ల క్రితం అడవిబాట పట్టిన బడే చొక్కారావు ఎట్టకేలకు అజ్ఞాతం వీడి జనంలోకి రానున్నారు. ఇటీవలి కాలంలో అగ్రనేతల ఎన్‌కౌంటర్‌లు, లొంగుబాట్ల నేపథ్యంలో తాజాగా ముగ్గురు అగ్ర నేతల లొంగుబాటు మావోయిస్టు పార్టీ శకానికి ముగింపేనా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### ఎన్‌కౌంటర్‌లో మృతి చెందినట్లు ప్రచారం

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి యాప నారాయణ అలియాస్ హరి భూషణ్ 2021 జూన్ 21న దామోదర్ కరోనాతో దండకారణ్యంలో మర ణించారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ చొక్కారావును తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది. అయితే, 2025 జనవరి 16న ఛత్తీస్ గఢ్ బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్లో మృతి చెందారన్న వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ పేరుతో ఆయన మరణించరని ఓ లేఖ విడుదల అయింది. అయితే, దామోదర్ ఎన్ కౌంటర్ ను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్రాజ్.పి ధ్రువీకరించలేదు. దీంతో ఆయన ఎన్కౌం టర్ నుంచి తప్పించు కున్నారని వార్తలు వచ్చాయి.

### కాల్వపల్లి నుంచి

తెలంగాణలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే బతుకమ్మ, ఎల్లయ్య ఏకైక సంతానమైన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఏటూరు నాగారం మండలం చిన్న బోయిపల్లిలో 10వ తరగతి పూర్తి చేసిన దామోదర్..

2లో..

## పెళ్లి పేరుతో యువతులకు మోసం

2

- వెలుగులోకి వచ్చిన యువకుడి బాగోతం
- ఉప్పల్‌లో ఓ పాస్టర్‌పై మహిళ ఫిర్యాదు
- రంగంలోకి దిగి దర్యాప్తుచేస్తున్న పోలీసులు

## జర్నలిస్టులకు హెల్త్ కార్డులివ్వాలి

### లేదంటే ఉద్యమమే

- సీఎంకు రాష్ట్రంలోని జర్నలిస్టులు కనబడడం లేదా?
- తెలంగాణ కోసం పోరాడిన వాళ్లం.. జర్నలిస్టులకోసం మరో ఉద్యమం చేస్తాం
- మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ
- ప్రమాద బీమా సొమ్ము చెల్లించండి: ఆస్కాని మారుతి సాగర్




**హైదరాబాద్, నినాదం:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇచ్చి హెల్త్ పాలసీ అమలు చేయాలని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూ డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హెల్త్ కార్డును, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మంగళవారం టీయూడబ్ల్యూ జే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి కాక ముందే, ఉద్యమ సమయంలో తను జర్నలిస్టులకు ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డును జి ఓ 64 రూపంలో తీసుకువచ్చి కార్డులు ఇచ్చి అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ లో చెల్లు బాటు అయ్యేలా అమలు చేశారని అల్లం నారాయణ చెప్పారు.

# మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

## డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు

### లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న

- 40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు
- వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి
- కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి24(నినాదం):** తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు ప్రకటించారు.

▸▸తరువాయి 2లో..

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

- అగ్రదేశ ఒత్తిడికి తలవంచిన మోదీ
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ




**భోపాల్, నినాదం:** భారత్`అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు.

2

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు

పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు




**హైదరాబాద్, నినాదం:** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి క ష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు.

2

## జిహెచ్‌ఎంసిలోనూ పాగా వేస్తాం

ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకు వెళతాం

కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



**హైదరాబాద్, నినాదం:** జీహెచఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని అన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

2

## హైదరాబాద్‌లో నకిలీ టీ పౌడర్ అమ్మకాలు

తయారీదారును పట్టుకున్న పోలీసులు

## కన్నతల్లి కర్కశత్వం

3లో..

- రెండు నెలల బాలుడిని కట్టెల పోయిలో వేసి కాల్చిచంపిన దారుణం
- ఏడువకుండా నోట్లో గుడ్డలు కుక్కి,కాళ్ళు కట్టేసి..
- బౌరంపేట్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని ఓ భవన నిర్మాణంలో దుర్ఘటన
- గొప్యంగా ఉంచిన భవన నిర్మాణ సంస్థ యాజమాన్యం
- అపార్ట్మెంట్లో సేల్స్ తగ్గిపోతాయని మీడియాను అనుమతించని యాజమాన్యం
- ఘటన స్థలాన్ని పరిశీలించి తల్లిని అదుపులోకి తీసుకున్న దుండిగల్ పోలీసులు

*కుత్బుల్లాపూర్, (నినాదం) : దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని క్టటెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.*

## కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య

- అంబర్‌పేటలో తీవ్ర విషాదం
- హోటల్ నడుపుతూ దర్జాగా బతుకుతున్న కుటుంబం
- ఆర్థిక సమస్యలే కారణమంటూ సూసైడ్ నోట్
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు

2



**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేటలో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులను భర్త రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), కుమారుడు శశాంక్ (24)గా గుర్తించారు.




## త్వరలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0

- ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా
- తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ ప్యూర్ రేరా
- గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు

2

తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు.

**హైదరాబాద్,ఫిబ్రవరి24(నినాదం):** మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### రెండేళ్లుగా దేవాదుల నుంచి

## ఒక్క ఎకారా పారలేదు

- సాగునీరు అందించిన పాపాన పోలేదు
- నత్తనడకన వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణం
- అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా చర్చించడానికి సిద్ధం
- వరంగల్ ఆస్పత్రి నిర్మాణాలను పరిశీలించిన హరీష్‌రావు

2

### వైసీపీ హయాంలో కల్తీ నెయ్యితో

## 20 కోట్ల లడ్డూల తయారీ

2019`24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగం

రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ

- ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగానే కల్తీ జరిగిందని చెప్పా
- అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారు
- కల్తీపై దేవుడే తనతో విషయాలు వెల్లడించేలా చేశారు
- మహాపాపం' పేరిట లడ్డూ కల్తీ పై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్

2



**అమరావతి, నినాదం:** వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు.

## అక్రమ రవాణా నివారించడంలో...
# అంగన్వాడీ టీచర్స్ పాత్ర అత్యంత కీలకం
### జిల్లా సంక్షేమ అధికారి విజేత.. సీడీపీఓ వీర భద్రమ్మ.. ప్రజ్వల సమన్వయ కర్త సురేష్ కుమార్





**ఖమ్మం, ఫిబ్రవరి 24 (నినాదం):**
ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిషు సంక్షేమ శాఖ ఖమ్మం సమన్వయం తో అంగన్వాడీ టీచర్స్ కీ మనుషుల అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్ పైన రెండు రోజుల శిక్షణ కార్యాక్రమం ను జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి విజేత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ఒక అంతర్జాతీయ సమస్య, ముక్యంగా మహిళలు, అమ్మాయిలు దీని బారిన పడుతున్నారు, ప్రేమ పెళ్లి ఉద్యోగం సినిమా అవకాశాలు డబ్బు ఆశ చూపి అమ్మాయిలను మోసం చేసి వేరే ప్రదేశాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహల్లో అమ్మివేస్తున్నారు. అక్కడ వారు అత్యంత దారుణంగా హింస కు గురి అవుతున్నారు. ఒక మహిళా ఇలాంటి వాటిని తట్టుకునే శక్తి ఉంటుందా, ఇలాంటి వాటిని చూసి ఉపేక్షించకుండా వెంటనే రిపోర్ట్ చేయాలి, ప్రతి అంగన్వాడీ టీచర్ అక్రమ రవాణా పై అవగాహనా పెంచుకుని నివారించడానికి ప్రయత్నం చేయాలి అని అన్నారు. సీడీపీఓ వీర భద్రమ్మ మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్ పాత్ర సమాజ అభ్యున్నతికి ఎంతో అవసరం అని, మన పరిధిలోని మహిళలు, అమ్మాయిలు జాగ్రత్త గా ఉండేలాగా అవగహన కల్పించాలి, ముక్యంగా సైబర్ ట్రాఫికింగ్ ద్వారా సోషల్ మీడియా గేమ్స్ లాంటి వాటి ద్వారా మోసం చేయబడుతున్నారు. ఏదైనా జరిగినప్పుడు భయపడ కుండా ఎలా, ఎవరికి సమాచారం ఇవ్వాలి అనేది తెలుసుకుని అప్రమతంగా ఉండాలని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పించాలి అని అన్నారు ప్రజ్వల సంస్థ సమన్వయ కర్త సురేష్ కుమార్ మాట్లాడుతూ... సంస్థ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అవగాహనా, శిక్షణ కార్యక్రమం లను నిర్వహిస్తున్నము. ఈ శిక్షణలో అక్రమ రవాణా మరియు సైబర్ ట్రాఫికింగ్ ఎలా జరుగుతుంది, అమ్మాయిలను ఎలాంటి హింసకు గురి చేస్తున్నారు అనే అంశాలు, అదేవిదంగా చట్టాలు భారతీయ న్యాయ సంహిత (బిన్స్ ) ఇమ్మోరల్ ట్రాఫికింగ్ ప్రీవెన్షన్ యాక్ట్ (ఇటపా ) పోక్సో యాక్ట్, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, జూవెనల్ జస్టిస్ యాక్ట్ లాంటి చట్టాలు, 1098 (చైల్డ్ లైన్) 100 (పోలీస్) 181 (మహిళా హెల్ప్ లైన్) 1930 (సైబర్ ట్రాఫికింగ్) ల గురించి వివరిస్తూ అంగన్వాడీ టీచర్సగా సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణా నిరోదా నికి సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సూపర్ వైజర్ లు.... ప్రజ్వల సిబ్బంది అనిల్ కుమార్, మితాళి రాజ్ ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ లోని అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



## ఇంటర్, పదో తరగతి పరీక్షలను
# పకడ్బందీగా నిర్వహించాలి
### సీఎస్ రామకృష్ణ రావు
### ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షలు
### పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్


**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 24: (నినాదం )**
ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించాలని సి.ఎస్. కే రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదే శించారు. మంగళవారం ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సీఎస్, అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె. రామకృష్ణ రావు మాట్లాడుతూ, పరీక్షలు ఎటువంటి రిమార్కులు లేకుండా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసు కోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశ ద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బం దీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థు లకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవస రమైన మౌళిక సదుపాయాలు కల్పించా లని అధి కారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకో వాలని ఆయన వైద్య శాఖ అధికా రులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా బందో బస్తు తో పటిష్టంగా చేపట్టాల న్నారు. సిబ్బందికి కావాల్సిన అవగాహన కల్పిం చాలన్నారు. విద్యార్థుల రవాణాకు ఆర్టీసీ బస్సుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహాయించి, ఏ ఒక్కరికి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల లోకి అనుమతించ వద్దని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలాక్ట్రానిక్ పరికరాలు, వాచ్ లకు అనుమతి లేదన్నారు. పరీక్షకు గంట ముందు వాష్ రూం లు సానిటేషన్ చేపట్టి, క్షున్నంగా తనిఖీలు చేసి, ఎటువంటి అను మానిత వస్తువులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగునీటి సరఫరా ఉండాలని, అంతరాయంలేని విద్యుత్ అందించాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థు లకు సరిపడ బెంచీలు, ఫర్నీచర్ ఉండాలనీ, కనీస సౌకర్యాల కల్పన చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీ డియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా పంచాయతీ అధికారి రాంబా బు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా రవాణా శాఖ అధికారి జగదీష్, టిజి ఆర్టీసీ ఆర్ఎం వెంకన్న, మునిసిపల్ కమిషనర్లు మునవర్ అలీ, గురు లింగం, సంపత్ కుమార్, రామ్ దుర్గారెడ్డి, నర్సింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక కాంట్రాక్టర్ జేబులు
# నింపేందుకే చెట్లు నేలమట్టం
### ఆదివాసి సంఘాలతో ఎఫ్డీఓ కార్యాలయం ముట్టడిస్తాం: గురజాల గోపి, అలెంకోటి

**మణుగూరు ఫిబ్రవరి 24 (నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అటవీ శాఖ అధికా రుల తీరు వివాదాస్పదంగా మారిందని, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెంకోటి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఆరోపించారు. మంగళవారం మణుగూరులో రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. అడవులను రక్షించాల్సిన అటవీ శాఖ అధికారులే అడవు లను భక్షిస్తున్నారని వారు ఆరోపించారు. కంచే చేను మేసిన విధంగా అటవీశాఖ అధికారులు తీరు ప్రతి ఒక్కరిని ఆశ్చర్యాన్ని గురి చేస్తున్నట్లు వారు ఆరోపించారు. ఇసుక కాంట్రాక్టర్లు జేబులు నింపేందుకు పచ్చని అటవీ చెట్లను నేలమట్టం చేయడం చట్ట విరుద్ధమని దీనిపై న్యాయపో రాటం కూడా చేస్తామని వారు ఆరోపించారు. అడవులు ఆదివాసీల జీవ నాధారం అని అటువంటి విలువైన ఆదివాసీల సంస్కృతి, ఆత్మగౌరాన్ని తుంగ లోనికి తొక్కి ఇసుక ర్యాంపులు కోసం విలువైన చెట్లను నరికి రహదారి సౌకర్యం కల్పించిన అటవీశాఖ అధికారులు వారు అవినీతికి హ్యాట్సాఫ్ అని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో అడవులను నరికి ఇసుక కోరి కాంట్రాక్టర్లకు వాళ్ళ లారీలకు రహదారి సౌకర్యం కల్పించిన ఘనత మణుగూరు అటవీ శాఖ అధికారులు దేనని వారు ఆరో పించారు. పేదవాళ్లు కట్టలు కొట్టుకున్న పశువులను అడవిలో మేపుకున్న కూడా కేసులు పెట్టే అటవీశాఖ అధికారులు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడవిని నాశనం చేయడం వారికి ఎవరు ఈ అధికారం ఇచ్చారని వారు ప్రశ్నించారు. అటవీశాఖ అధికారులు అక్రమా లను ఎండగట్టేందుకు ఈనెల 28న మణుగూరు ఎఫ్డిఎఫ్ కార్యాలయం గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చ రికలు జారీ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో అఖిలపక్ష సంఘాలు, ఆదివాసిసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అక్షర రేణుక మహిళా మండలి సభ్యులు పూనెంసరోజ, ఎండి షబానా, కోరిశ్యామల, కన్నాపురం వసంత, దేరంగుల సుజాత, రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం శైలజ, లక్కిం శెట్టి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు





### జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 24 (నినాదం)**
పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై మంగళ వారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ అన్ని జిల్లాల కలెక్టర్లు పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా చూసుకోవాలని, ఇతర మౌలిక వసతులన్నీ కల్పించా లని ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పాల్గొన్నారు. వీసి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్షలు జరిగే ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యార్థులతో పాటు పరీక్షల విధులు నిర్వర్తించే ఇన్విజిలేటర్లు, ఇతర అధికా రులు ఎట్టి పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్స్ వస్తువులు, సెల్ ఫోన్స్ పరీక్ష కేంద్రాలకు తీసుకు రాకూడదన్నారు. పరీక్షలు జరగడానికి గంట ముందే ఆయా కేంద్రాల్లోని హాల్స్ ను, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాథమిక చికిత్స, తాగునీరు, టాయిలెట్స్, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రెవెన్యూ , తపాలా, రవాణా, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు కూడా తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి , డిఐఈఓ హృదయ రాజు, డిటిఓ వెంకటేశ్వరరావు, డిపిఓ శ్రీకాంత్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి వనమా ఆశీస్సులు తీసుకున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు
### అభివృద్ధి దిశగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు

**కొత్తగూడెం, ఫిబ్రవరి24(నినాదం)**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీఆర్ఎస్ కార్పొరేటర్లు మంగళవారం మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు వనమాకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, ప్రజలు నమ్మి ఇచ్చిన బాధ్యతను సమర్థవం తంగా నిర్వర్తించాలని సూచించారు. కార్పొరేషన్ అభివృద్ధి, ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని, ప్రతి డివిజన్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వేగంగా పరిష్కరించే విధంగా కార్యాచరణ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్పొరేటర్లు కూడా తమ డివిజన్ల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, పార్టీ నాయకత్వం మార్గదర్శకత్వంలో కార్పొరేషన్ను ఆదర్శంగా నిల బెడతామని తెలిపారు. ఐక్యతతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి , బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు సాగర్ మల్హోత్రా, గుణ చరిత్, మల్లెల స్వప్న, బత్తుల మధుచంద్, సింధు తపస్వి, గుగులోత్ రాంబాబు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెల రవిచంద్ర, భట్టు మంజుల, శంకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీతో కొత్తగూడెంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొన్నది.

# ఇంటర్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్
### ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు దారా రమేష్



**కొత్తగూడెం, ఫిబ్రవరి24(నినాదం)**
ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న జిల్లాలోని అన్ని విద్యార్థులకు ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దారా రమేష్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని, అయితే ఒత్తిడికి లోనుకాకుండా సమయ పాలన పాటిస్తూ, పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకుంటూ పరీక్షలకు హాజర వ్వాలని సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పకుండా లభిస్తుందని, తల్లిదండ్రులు కూడా పిల్లలకు ధైర్యం చెప్పి ఉత్సాహ పరచాలని పేర్కొన్నారు. జిల్లాలోని విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై, ఉన్నత విద్యలో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దారా రమేష్ ఆకాంక్షించారు.

# చికిత్స నిమిత్తం నిరుపేద బాధితురాలికి ఎల్ఓసి
### అందజేసిన సునీల్ కుమార్ రెడ్డి


**ఆర్మూర్, ఫిబ్రవరి 24 ( నినాదం):**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని దేవక్క పేట గ్రామానికి చెందిన మందాల రవళి అనే బాధిత కుటుంబ సభ్యులకు చికిత్స నిమిత్తం బాల్కొండ నియోజక వర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి 2 లక్షల 50 వేల ఎల్ఓసి అందజేశారు. మందాల రవళి కి వెన్నుపూస ఆప రేషన్ చికిత్స చేయించేందుకు కుటుంబ సభ్యులు హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు డబ్బులు సరిపోలేక పోవడంతో స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి తమ గోడును బాధిత కుటుంబ సభ్యులు విన్న వించుకున్నారు. వెంటనే సునీల్ కుమార్ రెడ్డి స్పందించి చికిత్స నిమిత్తం ఎల్ఓసి అందజేసి ఆదుకున్నారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు మందాల రవళికి చికిత్స నిమిత్తం ఎల్ఓసి అంద జేయడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు.



## రాష్ట్రస్థాయికి ఎంపికైన
# విద్యార్థులకు అభినందన
### అభినందించిన ఉపాధ్యాయుల బృందం, ప్రజా ప్రతినిధులు


**ఆర్మూర్, ఫిబ్రవరి 24 (నినాదం):**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన కమ్మర్పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కార్తికేయ అనే విద్యార్థి, జిల్లా స్థాయిలో నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్రం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన తొమ్మిదో తరగతి విద్యార్థి కార్తికే యను, రాష్ట్ర స్థాయిలో జరిగిన సాఫ్ట్బాల్ టోర్నమెంట్లో విజయం సాధించిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని బుస్రాను, భౌతిక రసాయన శాస్త్రంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన కృషి చేసిన ఉపాధ్యా యురాలు సరోజన లక్ష్మీ లను, సాఫ్ట్బాల్ లో విజయం సాధించేలా కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు నాగభూషణంను ప్రధానోపాధ్యాయులు సాయన్న, కమ్మర్పల్లి సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు భోగరామస్వామి, కోశాధికారి బుచ్చి మల్లయ్య, గ్రామ బుద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల బృందం వారిని సన్మానించి అభినందించారు. ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయుల బృందం మాట్లాడుతూ, విద్య, క్రీడలలో రాణిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.


# పాలెం గ్రామ పాలకవర్గ సభ్యుల ప్రత్యేక సమీక్ష సమావేశం




**ఆర్మూర్, ఫిబ్రవరి 24 (నినాదం)**
నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజక వర్గం మోర్తాడ్ మండలం లోని పాలెం గ్రామంలో గల రైతు వేదిక భవనంలో స్థానిక సర్పంచ్ కలిగిరి రాధ రవి అధ్యక్ష తన, ఉప సర్పంచ్ పాలెం శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో వార్డ్ సభ్యులతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక సమీక్ష సమావేశం మంగళవారం రోజున నిర్వహించారు. ఈ సమావేశంలో పాలెం గ్రామ కార్యదర్శి సమీక్ష సమావేశంలో జమ,ఖర్చులు, చేసిన అభివృద్ధి పనులను, చేపట్టే అభివృద్ధి పనులను, గ్రామంలోని సమస్యలను పాలక వర్గ సభ్యులకు చదివి వినిపించారు. టెక్నికల్ ప్రాబ్లం వల్ల 14 ఫైనాన్స్ నిధులు ఇంకా ఖాతాలో జమ కాకపోవడం లాంటి సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో కారోబార్ అబ్బుల శీను గౌడ్, తదిత రులు, పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాలపై అహంకారపు దాడులను
# బీసీ కమిషన్ సహించదు
### తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్







**నాగర్ కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 2 4 (నినాదం)**
నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని కుమ్మెర గ్రామ శివాలయంలో జరిగిన ఘటనపై రెండు నెలల చిన్నారి బలైపోవడం అత్యంత విషాదకరమని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్లు రాపోలు జయప్రకాశ్, టీ.సురేందర్, బాలలక్ష్మి , సభ్యులతో కలిసి రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయ వద్ద జరిగిన ఘటన ప్రదేశాన్ని సందర్శించి అక్కడ జరిగిన వివరాలను కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో చిన్నారి ఘటన జరిగిన పూర్వాపరాల వివరాలపై ఆరా తీశారు. ఘటన జరుగుతున్న సందర్భంగా హోంగార్డు చిత్రీకరించిన వీడియోను డి.ఎస్.పి బుర్రి శ్రీని వాసులు వీడియోను ఫోన్లో కమిషన్ చైర్మన్ కు చూపించారు. గ్రామంలో రెండు నెలల చిన్నారి సమాధిని సందర్శించి సమాధి వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. చిన్నారి తల్లిదండ్రులు గణేష్ మౌనికల ఇంటిని సంద ర్శించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాట్లాడుతూ మల్లన్న జాతరకు సుమారుగా 10,000 మంది భక్తులు వచ్చారని అధికారులు తమ దృష్టికి తెచ్చినట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని కొమ్మెర ఘటనను రాష్ట్ర బీసీ కమిషన్ అత్యంత ప్రాధాన్యత తీసుకున్నట్లు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, దేవాదాయ శాఖను పూర్తిస్థాయిలో నివేదికను సమర్పించాలని కోరినట్లు తెలిపారు. నివేదికలు అందిన తర్వాత ప్రభు త్వానికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ తరఫున సమగ్ర నివేదికను పంపనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. బడుగు, బలహీన వర్గాల హక్కులను రక్షించడం కమిషన్ బాధ్యత అని, ఇలాంటి సంఘట నలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నిందితులు ఎంతటి వారినైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల రాష్ట్ర బీసీ కమిషన్ అండగా నిలుస్తుం దని భరోసా కల్పించారు. దోషులను ఎంతటి వారైనా చట్టపరంగా కఠినంగా శిక్షించాల్సిం దేనని, పోలీసులు పారదర్శకంగా దర్యాప్తు చేసి నిజానిజాలను వెలికితీయాలని ఆయన ఆదేశించారు. కులవివక్షకు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలని, సమాజంలో సమానత్వ భావన పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ పిలుపునిచ్చారు కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ గత మూడు రోజులుగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను రాష్ట్ర బీసీ కమిషన్ దృష్టికి వివరంగా తీసుకువచ్చారు.



## మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్
# మొబైల్ యాప్‌పై శిక్షణ
### కలెక్టరేట్ ఏవో భూపాల్

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 24( నినాదం )**
గ్రామ స్థాయిలో మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగాన్ని తప్పనిసరిగా అమలు చేసి దరఖాస్తులను వేగంగా పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ఏవో భూపాల్ అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఐడీఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, జీపీవోలకు మీసేవ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మీసేవ కేంద్రాల్లో స్వీకరించే దరఖాస్తులను వేగవంతంగా,పారద ర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొంచిన మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్‌ను అధికారులు సమర్థవంతంగా విని యోగించాలన్నారు. దరఖాస్తుదారుల నివాసా నికి వెళ్లి క్షేత్రస్థాయిలో వివరాలను యాప్‌లో నమోదు చేసి,జియో–ట్యాగ్‌తో లైవ్ ఫోటోలు అప్‌లోడ్ చేయడం ద్వారా నకిలీ దరఖాస్తులకు అడ్డుకట్ట వేయవచ్చని పేర్కొన్నారు.యాప్ ద్వారా నమోదు చేసిన సమాచారం నేరుగా మీసేవ పోర్టల్‌కు అనుసంధానమై తక్షణమే అప్‌డేట్ అవుతుందని వివరించారు. సమర్పిం చిన దరఖాస్తులు డిప్యూటీ తహసీల్దార్ల స్థాయిలో పరిశీలనకు వెళ్లి,అక్కడ దరఖాస్తుల వివరాలు,పత్రాలను వెరిఫికేషన్ చేసి తుది ఆమోదం లేదా తిరస్కరణ నిర్ణయం తీసుకుం టారని తెలిపారు. ముఖ్యంగా ఆదాయ,నివాస, కుల,కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ధృవప త్రాలు వంటి సేవల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం పొందేలా ఈ విధానం దోహదప డుతుందని తెలిపారు. పూర్తిగా డిజిటల్ విధానంలో పరిశీలన నిర్వహించడం వల్ల సేవలు త్వరితగతిన పూర్తవుతూ, పారదర్శకత పెరిగి ప్రజలకు సమయపాలనతో కూడిన మెరుగైన సేవలు అందుతాయని వివరించారు. ఈ శిక్షణలో భాగంగా యాప్ డౌన్‌లోడ్ విధానం,లాగిన్ ప్రక్రియ, ఫీల్డ్ వెరిఫికేషన్ నమోదు,ఫోటో అప్‌లోడ్,రిపోర్ట్ సమర్పణ తదితర అంశాలపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు. అధికారుల సందేహాలకు వివర ణాత్మక సమాధానాలు అందించి,యాప్ విని యోగాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివ,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,గ్రామ పరిపాలన అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి క త్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్ట గొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్ప త్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్ట మైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్ష ణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణా లను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాస నసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విడిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవ హారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపో వడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజె క్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పౌడులను పాలలో కలి పేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకో కుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

సంపాదకీయం

# విలువల కోసం జీవితాంతం పాటుపడిన కాటం

**ఫిబ్రవరి 25..**
**కాటం లక్ష్మీనారాయణ వర్ధంతి**

ఆయన నిజాం వ్యతిరేక పోరాటయోధులలో ప్రముఖుడు.స్వార్థం అనే పదాన్ని దగ్గరకు రానీయకుండా, రాజకీయ పదవులకు ఏనాడూ పాకులాడ కుండా, కేవలం ప్రజలకు, విలువల కొరకు ఎంతటి వారినైనా, ఎదిరించి ధైర్యంగా నిర్మొహమాటంగా నిల బడటం ఆయనకే చెల్లింది. సంస్థా నాలలో స్వాతంత్ర్య యోధులను కేంద్ర ప్రభుత్వం గుర్తించక పోవడా న్ని అవమానంగా భావించి, పోరాడి సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభింప చేసిన ఘనత ఆయనదే. హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించిన కృషీవలుడు ఆయన. వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు చెల్లవని కోర్టు తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులం దరిని ఒక తాటిపైకి తెచ్చి, ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించిన గొప్పతనం ఆయనదే. ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షు లయ్యారు. ఆయనే పోరాట పటిమ కు, కార్యదీక్ష తకు నిలువుటద్దం గా నిలిచిన యోధుడు కాటం లక్ష్మీ నారాయణ.

కాటం లక్ష్మీనారాయణ (సెప్టెంబరు 19, 1924 – ఫిబ్రవరి 25, 2010) రంగారెడ్డి జిల్లా శంషాబాదులో, లక్ష్మయ్య, సత్తెమ్మ దంప తులకు 1924 వ సంవత్సరంలో సెప్టెంబరు 19 న జన్మించారు. అయన తాత కాటం నారాయణ స్థానిక జమీందా రుల అకృత్యా లను ఎదిరించిన ధైర్యవంతులు. తాత పేరుతో పాటు ధైర్య సాహసాలు కూడా పుణికి తెచ్చు కున్నారు. 1942 అక్టోబరు 12 న బూర్గుల రామకృష్ణారావు చాదర్ ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండులో సత్యాగ్రహం చేయడానికి సన్నాహాలు చేసిన సందర్భంలో నైజాము పోలీసులు బూర్గుల రామకృష్ణారావును, లక్ష్మీనారా యణను అరెస్ట్ చేశారు. అప్పటికి నారాయణ వయస్సు పంతొమ్మిది. అప్పటి నుండి లక్ష్మినారాయణ బూర్గుల రామ కృష్ణారావుని గురువు గా బావించారు. పోలీసు లు లక్ష్మినారాయణను ఏడు నెలల పాటు చెంచల్ గూడ జైల్లో వుంచా రు. తర్వాత లక్ష్మి నారాయణ న్యాయవిద్య పూర్తి చేసి బూర్గుల వారి వద్దనే జూనియర్ లాయర్ గా చేరారు. బూర్గుల తో పాటు అన్ని కార్య కలాపలాలలో క్రియా శీలక పాత్ర పోషించారు. ఆనాటి సామాజి క సమస్యలలో కూడా పాలు పంచు కున్నారు. నిజాం ప్రభుత్వ ఆజ్ఞలను దిక్కరించి హింది పాఠశాలను స్థాపించాడు. ఖాది వ్యాప్తి, దళిత జనోద్ధరణ వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నాతు. ఆచార్య రంగా ప్రేరణతో 1945లో లక్ష్మి నారాయణ హైదరా బాదు యువ జన కాంగ్రేసు స్థాపించి తాను ప్రదాన కార్యదర్శిగా పనిచేశారు. లక్ష్మి నారాయణ ఏదో ఒక ఉద్యమంలో పాల్గొనడం, అరెస్ట్ కావడం, తిరిగి రావడం, మళ్లి జైలుకెళ్లడం నిత్య కృత్యం అయింది.

**నిజాం పాలన అంతమై, నూతన రాష్ట్రం ఏర్పాటు అయ్యాక, ఆర్థిక, సాంకేతిక, వైజ్ఞానిక రంగాలలో రాష్ట్ర పునర్ నిర్మాణానికి 1949 డిసెంబరులో "జనత" పేరుతో ఒక పత్రికను ప్రారంబించారు. గతంలో రజాకార్ల చేతిలో హతుడైన షోయ బుల్లా ఖానో కలిసి పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం ఇప్పు డితనికి బాగా ఉపక రించింది. అంతే గాక రైతుల సమస్యల పరిష్కారానికి 1952లో రాష్ట్ర కర్షక సంఘాన్ని స్థాపించారు."తెలుగు భూమి" అనే మరో పత్రికను 1969లో ప్రారం బించారు.**

. ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు అకాడమి లాగ హింది అకాడమి ఉండాలని ఉద్యమించి ప్రభుత్వాన్ని ఒప్పించి స్థాపించి దానికి తానే ఉపాధ్యక్షు లయ్యారు.

1968లో హైకోర్టు వెనుకబడిన వర్గాలకు రిజ ర్వేషన్లు చెల్లవని తీర్పు ఇవ్వగా దాంతో బలహీన వర్గాల నాయకులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఒక కార్యవర్గాన్ని ఏర్పరిచి దానికి కన్వీనరు అయి సుప్రీం కోర్టుకు వెళ్లి హైకోర్టు తీర్పును రద్దు చేయించారు. ఆ సందర్భంలో ఒక మహా సభ ఏర్పాటు చేయించారు. దానికి లక్షలాది మంది రాగా నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంది కూడా రావడం విశేషం. లక్ష్మి నారాయణ సాధించిన ఘన విజయాలలో ఇది ఒకటి.

స్వాతంత్ర్య ఉద్యమాలలో పాల్గొన్న యోధులకు పెన్షన్ ఒక వరం లాంటిది అని నమ్మేవారు లక్ష్మి నారాయణ. స్వతంత్ర భారత్ లో ఈ అవ కాశాన్ని అందరు వినియోగించు కుంటున్నా.... నిజాం పాలిత ప్రాంతాల యోధులకు ఆ అవకాశం రాలేదు. దీనిపై లక్ష్మి నారాయణ కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. కేంద్రం అంగీకరిం చక పోవడంతో లక్ష్మినారాయణ " తెలంగాణ సమర యోధుని సత్యా గ్రహం" అని రాసిన ఒక అట్టను మెడలో వేసుకుని ప్రధాని ఇంటి ముందు నిరాహార దీక్ష చేసారు. ఢిల్లీ పత్రికలు ప్రముఖంగా ఈ అంశాన్ని ప్రచురించాయి. దాంతొ ఇందిరా గాంధి లక్ష్మిణాయణను పిలిపించి కారణం అడగగా..... " సంస్థానా లలో స్వాతంత్ర్య యోధులను మీరు గుర్తించక పోవడాన్ని మేము అవమానంగా భావిస్తు న్నాము. బ్రిటిష్ ఆంధ్ర స్వాతంత్ర్య యోధులు ఒక బ్రిటిష్ వారితోనె పోరాడారు. కాని సంస్థాన లోని యోధులు అటు సంస్థానాధీ శులతోను, ఇటు బ్రిటిష్ వారితోను పోరాడారు. 15 ఆగస్టు మాకు స్వాతంత్ర్య దినం కాదా? హైదరా బాదు విముక్తి జరిగిన



సెప్టెంబరు 17 ను స్వాతంత్ర్య దినంగా జరుపుకో మంటారా? ఒక్క హైదరాబాదు సంస్థాన ప్రజలే కాదు పలు సంస్థానాల ప్రజలు భారతీ యులు కారా? అవునా? కాదా? ముందు ఇది తేల్చండి? " అని సూటిగా, ధైర్యంగా ఇందిరా గాంధిని ప్రశ్నించి యోధుడు లక్ష్మి నారాయ ణ. దాంతో సంస్థానాల లోని స్వాతంత్ర్య యోధులకు కూడా పెన్షన్ సౌకర్యం లభించింది. ఈ యోధుడు సాధించిన అతి పెద్ద ఘన కార్యం. నేటికీ ప్రామాణిక గ్రంథంగా ఉన్న 844 పేజీల హైదరాబాదు స్వాతంత్ర్య సమర చరిత్రను ప్రామాణిక పద్ధతుల్లో గ్రంథస్థం చేయించారు... దాన్ని అప్పటి భారత రాష్ట్ర పతి జైల్ సింగ్ చేత ఆవిష్కరింప జేసారు. పి.వి.నరసింహ రావు, టి. అంజ య్య, కాసు బ్రంహానంద రెడ్డి, భవనం వెంకట్రామ రెడ్డి, నలుగురు ముఖ్య మంత్రులతో ఒక పెద్ద సభను నిర్వహించారు. అయన నిర్వహించిన సభలకు ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు, పీఠాధి పతులు, స్వాతంత్ర సమర యోధు లు, దలైలామ వంటి వారు కూడా పాల్గొనే వారు. ఆ మహా యోధు డు 2010 వ సంవత్సరం ఫిబ్రవరి 25 నాడు ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్..**

# ఎంతకాలం ఉంటానో తెలియదు

**అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు**
**నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు**
**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య**

**వాషింగ్టన్, నినాదం:**
నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్`ఎ`లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?‘ అని వ్యాఖ్యానిం చారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్`ఎ`లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరు గుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేద న్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గ బోనన్నారు.2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

**నెయ్యి సేకరణలో 2020లో**

# నిబంధనలు మార్పు

**కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పిఎస్‌లో కేసు**
**అసెంబ్లీలో కల్తీ లడ్డూ కేసు వివరాలు వెల్లడించిన ఆనం**

అమరావతి, నినాదం: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అనంతరం సీనియర్ అధికారులతో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటైందని చెప్పారు. ఆ తర్వాత సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్‌ను పునర్ వ్యవస్థీకరించి నట్లు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో మంత్రి మాట్లాడారు. 2014నుంచి ఈ`టెండర్ల ద్వారా అగ్‌మార్క్ స్పెషల్ ఆవు నెయ్యిని తితిదే సేకరి స్తోంది. కమిటీ సిఫార్సుల ఆధారంగా 2019లో టెండర్ నిబంధన లను బలోపేతం చేశారు. ఆ తర్వాత 2020లో సేకరణ నిబంధన లను మార్చారు. 5 నెలల వ్యవధిలోనే వాటిని సవరించినట్లు తేలింది. నిర్వహణ అనుభవాన్ని 3 ఏళ్ల నుంచి ఏడాదికి.. వార్షిక టర్నోవర్ అవసరాన్ని తగ్గించారు. తప్పనిసరి పాల సేకరణ నిబం ధనను తొలగించారు. సమగ్ర అధ్యయనం, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా సడలింపు చేశారు. అనుభవం లేని డెయిరీల ప్రవేశానికి ఇది దోహదపడినట్లు సిట్ గమనించింది. భోలేబాబా, వైష్ణవి సంస్థలతో పాటు ఇతర నిందితుల డెయిరీలు తక్కువ ధరను కోట్ చేయడం ప్రారంభించాయి. భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పేర్కొన్నప్పటికీ బిడ్డర్ల సంఖ్య గణనీయంగా పెరగలేదు. కొన్ని నిర్దిష్ట సరఫరా దారులకు మాత్రమే అసమానంగా ప్రయోజనం చేకూర్చి నట్లు ఈ సడలింపు ద్వారా తెలుస్తోంది‘అని ఆనం రామనారాయణ రెడ్డి వివరించారు.

# భారతదేశంలో పర్యావరణ... ఉద్యమాలు సూచనలు

**భారతదేశంలో పర్యావరణ ఉద్యమాలు 1990 నుంచి దేశమంతటా పర్యావరణానికి సంబంధించిన సంఘర్షణలు పోరాటాలు నిరసనలు, ఉద్యమాలు ఏర్పడుతూనే ఉన్నాయి. 1992 నుండి భారతదేశం లో పర్యావరణం వాదం ఒక వ్యవస్థిత ఉద్యమంగా కొనసాగుతుంది. దీనికంటే ముందు డిసెంబర్ 1984లో జరిగిన భోపాల్ దుర్ఘటన ప్రజలలో పారిశ్రామికీకరణ ఫలితాల పట్ల తీవ్రమైన భయాన్ని ఏర్పరిచింది. 1980లో భారత ప్రభుత్వం పర్యావరణ శాఖను స్థాపించింది. ఆ తర్వాత పర్యా వరణం అడవుల మంత్రిత్వ శాఖ గా. 1997లో భారత అభివృద్ధి నివేదిక ప్రకారం దేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యావరణ సమస్యలు తీవ్రమయ్యాయి. భారతదేశంలోని ప్రధాన పర్యావరణ సమస్యలు వాయు జల కాలుష్యాలు ముఖ్యంగా మెట్రోపాలిటన్ పారి శ్రామిక మండలాలలో వ్యర్థ పదార్థాలను వది లివేయడం, సానిటేషన్ సౌకర్యాలు లేక పోవడం ఆరోగ్యం శిశు మరణాలు, చరణాల రేటు ప్రభావిత మవడమే గాక జీవవైవిధ్యం దెబ్బతింటుంది.**

పర్యావరణ ఉద్యమాలు: 1. చిప్కో ఉద్యమం: ఉత్తరఖండ్లో 1970లో ప్రారంభమైంది. దీనిలో ప్రజలు పెద్ద ఎత్తున చెట్లను కౌగిలించుకొనుట ఈ ఉద్యమ ప్రారంభిక. ఉత్తరప్రదేశ్ లోని పౌరి చమౌళి ఉత్తరకాశి డెహ్రాడూల్ అల్మోరాంఘర్ నైనాల్ అనే 8 జిల్లాల్లో వ్యాపించింది. ఈ ఉద్యమాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ప్రచారమైన తొలి గ్రాస్ రూట్ ఉద్యమంగా చెప్పవచ్చు. ఉత్తరఖండ్లోని మూడు గ్రామాలలో వ్యవసాయ పనిముట్ల తయారు చేయడానికి చెట్లను కొట్టడానికి గ్రామస్తు లకు అటవీశాఖ అనుమతి నిరాకరించడంతో ఈ ఉద్యమం ప్రారంభమైంది. 1973లో అలహాబాద్ లోని ఆటవస్తుల ఫ్యాక్టరీకి చెందిన కొందరి వ్యక్తులు పది చెట్లను కొట్టడానికి గోకే శ్వరికి వచ్చారు. గ్రామస్తులు దీన్ని వ్యతిరేకిస్తూ చెట్లను కొట్టకుండా వాటిని కౌగిలించుకున్నారు. ఇదే సంఘటన రాంపూర్ పటలులో కూడా జరిగింది .చెట్లను రక్షించడానికి గౌరీదేవి నాయకత్వంలో ఎందరో ఉద్యమించారు. సుందర్లాల్ బహుగుణ ఈ ఉద్యమానికి సారథ్యం వహించారు. హిమాలయ ప్రాంతంలో 15 సంవత్సరాల పాటు చెట్లు కొట్టరాదని ప్రభుత్వం నిషేధించడంతో ఈ ఉద్యమం విజయం సాధించింది.

అప్పికో ఉద్యమం: కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో వాణిజ్య అడవులకు వ్యతిరేకంగా ఈ ఉద్యమం ఏర్పడింది. 8 సెప్టెంబర్ 1983లో లక్ష్మీనరసింహ యువక మండలి ఆధ్వర్యంలో సల్కనీ బెలెద్దే మొనోడు ఇతర ప్రాంతాల నుంచి స్త్రీ పురుషులు కాలుష్య కుదూర్ అడవికి 5 మైల్లు నడిచారు. చెట్లను కొట్టనివ్వకుండా వాటిని కౌగిలించుకున్నారు. అటవీశాఖ ప్రయోజనాల కోసం ఈ చెట్లను కొట్టవద్దని ఉత్తర్వులు జారీ చేసింది. గిరిజనుల వ్యతి రేకత తర్వాత ఈ చెట్లు కొట్టే ఉత్తర్వును రద్దు చేశారు. అడవి లోని చెట్లను ఎక్కువగా కొట్టడానికి ఉద్యమం ఆపగలిగింది. అప్పికో ఉద్యమం వాణిజ్య అడుగులకు వ్యతిరేకమైన ఒక అహింసా హితమైన ఉద్యమంగా గుర్తింపు పొందింది.

సైలెంట్ రివల్ వ్యాలీ ప్రాజెక్ట్: కేరళలోని పాల్గట్ జిల్లాలోని సైలెంట్ వ్యాలీలో కాంతి పూహ నదిపై ఈ ప్రాజెక్టును నిర్మించా లని భావించారు. దీనివల్ల 240 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని పదివేల హెక్టార్ల భూమికి నీటి పారుదల లభిస్తుంది అని అంచనా. అయితే సైలెంట్ వ్యాలీలోని జీవవైవి ధ్యానికి వివిధ నశిస్తున్న మొక్కలు జంతువులకు ప్రాజెక్టు హానిక రమని ప్రజలు ఎదురు తిరిగారు. ఈ ఉద్యమం ఈ ప్రదేశాన్ని జీవవైవిధ్య రిజర్వుగా ప్రకటించి ఈ ప్రాజెక్టును వదిలివేయాలని ఒక కమిటీ డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించ డంతో ఈ ఉద్యమం ప్రారంభమైంది.

తెహ్రిడాంకు వ్యతిరేక ఉద్యమం: ఉత్తరాంచల్లోని తెహ్రిలోని భగీరథి బిలంగన నదుల పై ప్రధాన డ్యామ్ నిర్మించాలని భావించారు. ఈ ప్రాజెక్టు ఎత్తు 260 మీటర్లు. విద్యుత్ శక్తి 350 మెగావాట్లు. ఇరిగేషన్ సౌకర్యం 27 వేల హెక్టార్లకు లభి స్తుందని అంచనా. అయితే 1985లో తెహరి బంద్ విరోధ సంఘర్షణ సమితి టీబీవీఎస్ఎస్ దీని సవాల్ చేస్తూ సుప్రీంకో ర్టులో కేసు వేసింది. సుందర్ లాల్ బహుగుణ, వీరేంద్ర సక్లాని, ఈ ఉద్యమానికి సారథ్యం వహించారు. 1986లో యూనియన్ కి చెందిన బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించి భూకంపాలు రావడానికి అవకాశం అన్న ప్రాంతమని పేర్కొన్నది. ఎన్విరా న్మెంట్ అప్రైజల్ కమిటీ ఈ ప్రాజెక్టు ఆపేయాలని ఏకగ్రీవంగా భావించింది.

నర్మదా బచావో ఆందోళన్ : మధ్య భారత దేశంలోని నర్మదా నది లోతులో ఈ ప్రాజెక్టును తలపెట్టారు. ఈ ప్రాజెక్టులో 31 మేజర్ డ్యాములు 135 మీడియం 3 మైనర్ డ్యాములను నిర్మిం చాలని అంచనా. ఈ 31 మేజర్ డ్యామ్లలో మధ్యప్రదేశ్లోని నర్మదా సాగర్ ప్రాజెక్ట్ గుజరాత్ లోని సర్దార్ సరోవర్ ప్రాజెక్టు విమర్శలకు గురైంది. నర్మదావ్యాలి ప్రాజెక్టు మధ్య భారతదేశం లోని మధ్యప్రదేశ్ గుజరాత్ మహారాష్ట్రకు లాభాన్ని చేకూర్చు తుందని తెలుపుతారు. నర్మదా బచావో ఆందోళన్ మేధాపాట్కర్ ఆధ్వర్యంలో జరిగింది ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని వ్యతిరేకించింది మూడు రాష్ట్రాలలోని ప్రాజెక్టులకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు కొనసాగాయి.

సర్దార్ సరోవర్ ప్రాజెక్టు: నర్మదా వాలి ప్రాజెక్టులో భాగంగా 1985లో సర్దార్ సర్వావర్ ప్రాజెక్టును గుజరాత్ పరిసర ప్రాంతాలలో నీటి వసతిపాదన వరదలు కరువ నియంత్రణ కోసం చేపట్టారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో 245 గ్రామాలు ముంపునకు గురవుతాయి. వేలాది మంది గిరిజనులు నిర్వాసి తులు అవుతారు. వేలాదిమంది అటవీ ఉపాధి కోల్పోతారు. దీనివల్ల రెండు లక్షల 50 వేల మందికి పునరావసం కల్పించాల్సి ఉంటుంది. నర్మదా గతి నవనిర్మాణ సమితి నర్మదా ధారణ గ్రస్త సమితి నర్మదా సందర్శన సమితి మధ్యప్రదేశ్ గుజరాత్ మహా రాష్ట్రలోని లోక్ అధికార సంఘం లాంటి సంస్థలు 1985 నుంచి దీనికి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. 1989 గ్రస్త సమితి మహారాష్ట్ర గతి నవనిర్మాణ సమితి నర్మదా అసిల్ గెలస్తా సంఘర్షణ సమితి మరికొన్ని సంస్థలు నర్మదా బచావ్ ఆందోళన(ఎన్బీఏ) అనే సంస్థగా విలీనమ య్యాయి .ఈ ఉద్యమానికి మేధా పట్కర్ సారధి. నిరాహార దీక్షలు పబ్లిక్ మీటింగ్లు ప్రద ర్శనలు జల దీక్ష లాంటి అహింస ఉద్యమం పాటించి ఈ ఉద్యమాన్ని చేపట్టారు. బాబా ఆమ్టే సుందర్లాల్ బహుగుణ అరుంధతి రాయి వంటి స్పెషల్ యాక్టివేషన్ కార్యకర్తలు ఈ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ఈ విధంగా భారత దేశంలోని ఇతర రాష్ట్రాల లోన డ్యాములకు వ్యతిరేకంగా ఆందోళనలు పోరాటాలు ఉద్యమాలు కొనసాగుతున్నాయి. కోయిల్ కరో (బీహార్ )సబర్నరేఖ (బీహార్) ఇచ్చంపల్లి( తెలంగాణ) పోలవరం (తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్) లకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు కొనసాగు తున్నాయి. ఈ విధంగా భారత దేశంలో పర్యావరణ ఉద్యమాలు పర్యావరణానికి సంబంధించిన సంఘర్షణలు పోరాటాలు నిరస నలు ఏర్పడుతూనే ఉన్నాయి. ఈ విధంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యావరణ సమస్యలు తీవ్రమయ్యాయి. భారతదే శంలోని ప్రధాన పర్యావరణ సమస్యలు వాయువు జల కాలుష్యాలు ముఖ్యంగా మెట్రోపాలిటన్ పారిశ్రామిక మండలా లలో సరైన వ్యర్థ పదార్థాలను వదిలివేయడం సానిటేషన్ సౌకర్యాలు లేకపోవడంతో ఆరోగ్యం శిశు మరణాలు జననాల రేటు ప్రభావితమైన కాక జీవవైవిధ్య దెబ్బతింటుంది. ఇది పేద వారికి జీవనోపాధి నశిస్తుంది. ఫలితంగా భారతదేశంలో పర్యా వరణ ఉద్యమాల కు అంకురార్పణ జరిగింది.

**పందిరి శ్రీనివాసులు**
**ఎంఏ( జాగ్రఫీ) బిఈడి, ఎంసీజే (జర్నలిజం) పిజిడిసిజే (జర్నలిజం). ఉస్మానియా యూనివర్సిటీ**





# వెల్లుల్లి టీతో రక్తపోటు నియంత్రణ

వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయన్న సంగతి అందరికీ తెలిసిందే. దాదాపు అధిక శాతం మంది చేసే అన్ని రకాల వంటకాల్లోనూ దీనిని ఉపయోగిస్తూనే ఉంటారు. వెల్లుల్లి వంటలకు రుచిని పెంచడంతో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. వెల్లుల్లి యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. ఇన్ఫెక్షన్ లు దరి చేరకుండా ఉంటాయి. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. ముఖ్యంగా రక్తపోటును అదుపులో ఉంచడంలో వెల్లుల్లి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

**రక్తపోటు అదుపులో..**

వెల్లుల్లిని నేరుగా తినలేరు. ఇది చాలా ఘాటుగా ఉంటుంది. కనుక రక్తపోటుతో బాధపడే వారు వెల్లుల్లితో టీ తయారు చేసి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారికి వెల్లుల్లి టీ ఏ విధంగా సహాయపడుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ధమనుల గోడలపై రక్తం బలం సాధారణం కంటే ఎక్కువగా ఉండే స్థితిని రక్తపోటు అంటారు. అధిక రక్తపోటును అదుపులో ఉంచడం చాలా అవసరం. దీనిని నియంత్రించకపోతే గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు. వెల్లుల్లిలోని సల్ఫర్ రక్తనాళాల్లో నైట్రిక్ఆక్సైడ్ ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో రక్తనాళాలు వ్యాకోచించి రక్తపోటు తగ్గుతుంది. ధమనులు గట్టిపడడం, స్ట్రోక్ వంటి ప్రమాదాలు వచ్చే అవకాశం కూడా తగ్గుతుంది.

**ఎలా తయారు చేయాలంటే..**

480 మిల్లీగ్రాముల నుండి 960 మిల్లీగ్రాముల మోతాదులో వెల్లుల్లిని తీసుకున్న వారిలో సిస్టోలిక్ రక్తపోటు గణనీయంగా తగ్గిందని నిపుణులు అధ్యయనాల ద్వారా వెల్లడించారు. ఈ విధంగా వెల్లుల్లి రక్తపోటును తగ్గించడంలో ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు. ఇక వెల్లుల్లి టీని తయారు చేసుకోవడం కూడా చాలా సులభం. దీని కోసం 3 వెల్లుల్లి రెబ్బలు, 3 కప్పుల నీరు తీసుకోవాలి. తరువాత ఒక గిన్నెలో నీరు పోసి అందులో వెల్లుల్లి రెబ్బలను దంచి వేసుకోవాలి. తరువాత ఈ నీటిని 4 నుండి 5 నిమిషాల పాటు మరిగించి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. తరువాత వడకట్టి అందులో రుచి కోసం తేనె లేదా నిమ్మరసం కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. అంతేకాకుండా శరీర ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

# స్ట్రాబెర్రీలో అద్భుతమైన పోషకాలు

***రోజూ స్ట్రాబెర్రీలను తినడం వల్ల కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..! మన ఆరోగ్యానికి మేలు చేసే పండ్లల్లో స్ట్రాబెర్రీలు ఒకటి. ఇవి అనేక పోషకాలతో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో విటమిన్ సి, మాంగనీస్, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటాయి.***





మన ఆరోగ్యానికి మేలు చేసే పండ్లల్లో స్ట్రాబెర్రీలు ఒకటి. ఇవి అనేక పోషకాలతో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో విటమిన్ సి, మాంగనీస్, ఫోలేట్, పొటాషియం వంటి పోషకాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మెదడు పనితీరును పెంచడంలో, జీర్ణక్రియకు ఇలా అనేక రకాలుగా స్ట్రాబెర్రీలు మనకు సహాయపడతాయి. ఆహారంలో భాగంగా స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**గుండె ఆరోగ్యానికి..**

స్ట్రాబెర్రీల్లో విటమిన్ సి, ఆంథోసైనిన్లు, ఎలాజిక్ ఆమ్లం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి ఫ్రీరాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. స్ట్రాబెర్రీల్లో ఫైబర్, ఫ్లేవనాయిడ్లు, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే స్ట్రాబెర్రీల్లో మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి మెదడు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి ఫ్రీరాడికల్స్ వల్ల మెదడు కణాలు దెబ్బతినకుండా కాపాడడంలో సహాయపడతాయి. దీంతో అభిజ్ఞా క్షీణత ప్రమాదం తగ్గుతుంది. దీర్ఘకాలిక మెదడు సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయి.

**కంటి సమస్యలకు..**

అదే విధంగా స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయసు పైబడడం వల్ల వచ్చే మాక్యులర్ క్షీణత ప్రమాదం తగ్గుతుంది. దృష్టి సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి. స్ట్రాబెర్రీల్లో శోథ నిరోధక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలో దీర్ఘకాలిక వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. స్ట్రాబెర్రీల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. తద్వారా శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే స్ట్రాబెర్రీలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ను కలిగి ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. ఇక స్ట్రాబెర్రీల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ప్రేగు కదలికలు మెరుగుపడతాయి. మలబద్దకం తగ్గుతుంది. ఈ విధంగా స్ట్రాబెర్రీలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు.

# సమతుల్య శక్తికి అరటి పండ్లు.. ఖర్జూరాలు



వ్యాయామం చేయడానికి ముందు, చేసిన తరువాత అలాగే కొన్ని సందర్భాల్లో శరీరానికి తక్షణ శక్తి అవసరమవుతుంది. తక్షణ శక్తి అవసరమైన సందర్భాల్లో చాలా మందికి వెంటనే గుర్తుకు వచ్చేవి అరటిపండ్లు, ఖర్జూరాలు. ఇవి సరసమైన ధరల్లో లభించడంతో పాటు తీసుకువెళ్లడం కూడా చాలా సులభం. ఇవి కార్బోహైడ్రేట్లతో నిండి ఉంటాయి. శరీరం శక్తి కోసం వీటిని గ్లూకోజ్ గా మారుస్తాయి. దీంతో మనకు తక్షణ శక్తి లభిస్తుంది. అయితే ఖర్జూరం, అరటిపండ్లల్లో తక్షణ శక్తి ఇవ్వడంలో ఏవి బాగా పని చేస్తాయి. శక్తి వేటిలో ఎంత త్వరగా విడుదల అవుతుంది, శక్తి ఎంతకాలం ఉంటుంది.. వంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ఖర్జూరాల్లో శక్తి అధికం..**

ఖర్జూరాలు చిన్నవిగా ఉంటాయి. కానీ చాలా శక్తివంతంగా పనిచేస్తాయి. గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వంటి సహజ చక్కెరలు వీటిలో అధికంగా ఉంటాయి. ఇవి నీటి శాతాన్ని తక్కువగా కలిగి ఉంటాయి. కనుక పోషకాలు కేంద్రీకృతమై ఉంటాయి. ఇవి సులభంగా జీర్ణమవుతాయి. కనుక శరీరం వీటిని త్వరగా గ్రహిస్తుంది. ఇక వీటిని వ్యాయామాలకు ముందు, దీర్ఘ వ్యాయామాలలు లేదా క్రీడల సమయంలో, శరీరానికి త్వరగా శక్తి అవసరమైనప్పుడు తీసుకోవచ్చు. ఇవి శరీర బరువును అంతగా పెంచవు కానీ శక్తిని అందిస్తాయి కనుక అథ్లెట్లు వీటిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు.

**సమతుల్య శక్తికి అరటి పండ్లు..**

అలాగే అరటిపండ్ల విషయానికి వస్తే ఇవి సమతుల్య శక్తిని అందిస్తాయి. ఇవి అందించే శక్తి ఎక్కువ కాలం పాటు ఉంటుంది. అరటిపండ్లు సాధారణ, సంక్లిష్ట కార్బోహైడ్రేట్ల మిశ్రమం. వీటిలో నీటి శాతం, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కనుక ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. వ్యాయామానికి 30 నుండి 60 నిమిషాల ముందు వీటిని తీసుకోవడం మంచిది. అరటిపండ్లు శక్తి స్థాయిలను త్వరగా గరిష్ట స్థాయికి చేరుకోకుండా స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయి. ఖర్జూరాలు తక్షణ శక్తిని అందిస్తాయి. అరటిపండ్లు మితమైన, స్థిరమైన శక్తిని అందిస్తాయి.






# భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

## మార్కెట్లపై ట్రంప్ దెబ్బ... కుప్పకూలిన సెన్సెక్స్




### 1068 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
### 288 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
### రెండేళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయిన ఐటీ రంగ షేర్లు

అమెరికా వాణిజ్య విధానాలపై తాజాగా తలెత్తిన ఆందోళనలతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను చవిచూశాయి. గత నాలుగు రోజుల్లో ఎన్నడూ లేనంతగా అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు కుప్పకూలాయి. బ్యాంకింగ్, ఇన్‌ఫ్రా, ఐటీ రంగ షేర్లలో భారీ అమ్మకాలు జరగడంతో సెన్సెక్స్ 1,068.74 పాయింట్లు నష్టపోయి 82,225.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 288.35 పాయింట్లు తగ్గి 25,424.65 వద్ద స్థిరపడింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా 15 శాతం తాత్కాలిక టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించడంతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకుంటాయన్న భయాలు మొదలయ్యాయి. గతంలో ఆయన విధించిన టారిఫ్‌లు చట్టవిరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడంతో అంతర్జాతీయ మార్కెట్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీని ప్రభావం భారత మార్కెట్లపై కూడా ప్రతికూలంగా పడింది.


ఈ అమ్మకాల ఒత్తిడిలో ఐటీ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. అమెరికా టెక్నాలజీ వ్యయంపై ఆందోళనలు, బలహీనమైన గ్లోబల్ సంకేతాలతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 4.74 శాతం పతనమై 30,053.50 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఈ సూచీ రెండేళ్ల కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఐటీ తర్వాత రియాల్టీ రంగం 2.54 శాతం నష్టపోయింది. అయితే, మెటల్ ఇండెక్స్ మాత్రం మార్కెట్ పతనంలోనూ కాస్త మెరుగ్గా నిలిచింది.

విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 25,500–25,600 స్థాయి కీలక నిరోధకంగా ఉంది. దీనిపైన నిలదొక్కుకుంటేనే మార్కెట్ పుంజుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ 25,300 స్థాయికి దిగువకు పడిపోతే, అమ్మకాల ఒత్తిడి మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, ఏఐ టెక్నాలజీపై ఆందోళనల కారణంగా మార్కెట్లు సమీప భవిష్యత్తులో అస్థిరంగానే కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# బ్యాంకులు ప్రధాన వ్యాపారంపై దృష్టి పెట్టాలి

## మిస్–సెల్లింగ్‌కు దూరంగా ఉండాలి: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

వినియోగదారులకు బీమా వంటి ఆర్థిక ఉత్పత్తులను తప్పుడు వివరాలతో బ్యాంకుల్లోనే విక్రయించడం (మిస్–సెల్లింగ్)పై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బ్యాంకులు తమ ప్రధాన వ్యాపారంపై దృష్టి పెట్టాలి. అవసరం లేకపోయినా బీమా ఉత్పత్తులు విక్రయించడానికే బ్యాంకులు ఎక్కువ సమయం కేటాయిస్తున్నాయి. బ్యాంకుల నియంత్రణ సంస్థ ఆర్‌బీఐ, బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డీఏఐ మధ్య ఉన్న నిర్వహణ పరమైన దూరం వల్ల ఎవరికీ జవాబుదారీతనం లేకుండా పోయింది' అని పేర్కొన్నారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన రిజర్వ్‌బ్యాంక్ (ఆర్‌బీఐ) సెంట్రల్ బోర్డ్ సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి విలేకరులతో మాట్లాడారు. మిస్–సెల్లింగ్‌ను ఉపేక్షించేది లేదంటూ ఆర్‌బీఐ ఇచ్చిన ముసాయిదా మార్గదర్శకాలపై సంతోషంగా ఉందన్నారు. 'ఇకపై ఇలాంటి పనులు చేయలేరు అనే సందేశం బ్యాంకులకు వెళ్లాలి' అని మంత్రి పేర్కొన్నారు. బ్యాంకులు డిపాజిట్లు, రుణాలపైనే దృష్టి సారించాలని ఆమె సూచించారు. గృహరుణం తీసుకునేందుకు ఇల్లు/స్థలం తాకట్టు పెడుతుండగా, మళ్లీ బీమా తీసుకోమనీ బ్యాంకులు ఒత్తిడి చేస్తుండటాన్ని మంత్రి ప్రశ్నించారు.



**పీఎస్‌బీల విలీన ప్రణాళిక ప్రస్తుతం లేదు**

ప్రభుత్వరంగ బ్యాంకు (పీఎస్‌బీ)ల విలీనం కోసం ప్రభుత్వం వద్ద ప్రస్తుతానికి ప్రణాళికేమీ లేదని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. వికసిత్ భారత్ కోసం బ్యాంకింగ్‌పై నియమించిన ఉన్నతస్థాయి కమిటీ నివేదిక ఇచ్చాక, ఈ రంగాన్ని మరింత పటిష్ఠం చేసే చర్యలు తీసుకుంటామని వివరించారు.
పసిడి దిగుమతులను నిశితంగా గమనిస్తున్నాం ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు భారీగా కొనుగోళ్లు చేస్తుండటం వల్లే పసిడి, వెండి ధరలు పెరుగుతున్నాయని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. విలువైన లోహాల దిగుమతులను ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) సునిశితంగా గమనిస్తున్నాయని, ప్రస్తుతం ఇవి 'ఆందోళనకర స్థాయి'లో ఏమీ లేవని అన్నారు. ఆభరణాల రూపంలో లేదా ఆస్తిగా భారతీయ కుటుంబాలకు బంగారం ఎప్పుడూ ఇష్టమైన పెట్టుబడి అని, దేశీయ అవసరాల కోసం మన దేశం పసిడిని దిగుమతి చేసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. పండగల సీజన్, అక్షయ తృతీయ వంటి సమయాల్లో దేశీయంగా పసిడికి గిరాకీ పెరుగుతుందన్నారు.

**అయిదేళ్లలో రూ.10 లక్షల కోట్ల ఆస్తుల నగదీకరణ**

రాబోయే అయిదేళ్లలో ప్రజా ఆస్తుల నగదీకరణ (ఎన్‌ఎంపీ) ద్వారా, రూ.10 లక్షల కోట్లు సమీకరించాలని నిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇందుకోసం ఎన్‌ఎంపీ –2ను ఆమె ప్రకటించారు. 2021లో ప్రకటించిన ఎన్‌ఎంపీ–1 కింద 2022–25లో రూ.6 లక్షల కోట్లు సమీకరించాలని నిర్ణయించగా, అందులో 89 శాతానికి సమానంగా రూ.5.3 లక్షల కోట్లు ఖజానాకు చేరాయన్నారు.

# ప్రైవేటు రంగానికి నిధుల లభ్యత: ఆర్‌బీఐ

జీడీపీలో ప్రభుత్వ నికర రుణభారం 2026–27 ఆర్థిక సంవత్సరంలో 3 శాతానికి తగ్గనుండడంతో.. ప్రైవేటు రంగానికి నిధుల లభ్యత పెరగనున్నట్లు ఆర్‌బీఐ బులెటిన్ తెలిపింది. 2026–27 బడ్జెట్‌లో ప్రభుత్వం స్థూల రుణ సమీకరణను రూ.17.3 లక్షల కోట్లుగా.. నికర రుణ సమీకరణ జీడీపీలో 3 శాతంగా పేర్కొనడాన్ని ప్రస్తావించింది. ఇది క్రమంగా కరోనా ముందస్తు స్థాయిలకు తగ్గించుకోవడంగా ఆర్‌బీఐ బులెటిన్ పేర్కొంది. రూ.17.3 లక్షల కోట్ల స్థూల రుణ సమీకరణ అంచనాలకు మించి ఉందని, ప్రైవేటు రంగానికి నిధుల లభ్యత తగ్గుతుందంటూ ఓ వర్గం ప్రజల్లో నెలకొన్న ఆందోళలను ఈ సందర్భంగా ప్రస్తావించింది. ఆర్‌బీఐ డేటా ప్రకారం 2019–20లో జీడీపీలో ప్రభుత్వ నికర మార్కెట్ రుణ సమీకరణ రూ.4.73 లక్షల కోట్లు (2.4 శాతం)గా ఉండడం గమనార్హం. 2020–21లో కరోనా విపత్తు కారణంగా ఏకంగా రూ.10.33 లక్షల కోట్లకు పెరిగింది. కరోనా




ముందస్తు స్థాయిలకు నికర మార్కెట్ రుణ సమీకరణ తగ్గించుకుంటున్నందున ప్రైవేటు రంగానికి నిధుల లభ్యత పెరుగుతుందని, ఆర్థిక మార్కెట్లపై ఒత్తిడి తగ్గుతుందని ఆర్‌బీఐ బులెటిన్ స్పష్టం చేసింది. ఇక 2024–25 ప్రభుత్వ నికర మార్కెట్ రుణ సమీకరణ జీడీపీలో 3.5 శాతం (రూ.11.63 లక్షల కోట్లు), 2025–26లో 3.2 శాతం (రూ.11.32 లక్షల కోట్లు) చొప్పున ఉండడం గమనార్హం.

# భారీగా పడిపోయిన వెండి ధరలు

## వినియోగదారులకు భారీ ఊరట




హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో వెండి ధర భారీగా పతనమై వినియోగదారులకు కాస్త ఊరటనిచ్చింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం ధరలు ఊహించని విధంగా పతనమయ్యాయి. ఒక్క రోజులోనే వెండి కేజీపై ఏకంగా రూ.15,000 తగ్గింది. ఇక బంగారం ధరలు మాత్రం స్వల్ప పెరుగుదలను నమోదు చేశాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.430 పెరిగి రూ.1,61,780కి చేరింది. ఇక ఆభరణాలలో వినియోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.400 మేర పెరిగి రూ.1,48,300 వద్ద కొనసాగుతోంది. గత కొన్ని రోజులుగా ఆకాశమే హద్దుగా పెరుగుతూ వచ్చిన వెండి ధర భారీగా దిగివచ్చింది. సోమవారం ధరతో పోలిస్తే ఇప్పుడు కేజీ వెండి రూ.2,85,000 వద్ద పలుకుతోంది. వెండి ఆభరణాలు కొనేవారికి, పెట్టుబడిదారులకు ఇది పెద్ద ఊరట అని చెప్పవచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం దేశీయ బులియన్ మార్కెట్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. పసిడి ప్రియులు కొనుగోలు చేసే ముందు తాజా ధరలను ఒకసారి సరిచూసుకోవడం మంచిదని బిజినెస్ ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు.

## మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించిన వాటర్ సప్లై సిబ్బంది

**మున్సిపల్ కార్మికుల సంక్షేమమే మాకు ముఖ్యం**

**చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం)** జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చైర్మన్ ప్రశాంత్ కుమార్ ను మొట్టమొదటిసారి మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న వాటర్ సప్లై సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగళవారం పట్టణంలోని వాటర్ సప్లై ట్యాంక్ సమీపంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు నూతన చైర్మన్ ప్రశాంత్ కుమార్ కౌన్సిలర్ దిడ్డి రామ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కార్మికుల కష్టాల విలువ తెలిసిన వాడిని భవిష్యత్తులో మున్సిపల్ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని తెలిపారు. కార్మికులు కష్టపడి పనిచేస్తేనే పట్టణ ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారని ప్రతిరోజు వారు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వాటర్ సప్లై సిబ్బంది అర్థం చేసుకుని నీటి సరఫరా విషయంలో జాగ్రత్తలు వహిస్తూ వెళ్లాలని కోరారు. రాబోయేది వేసవికాలం కాబట్టి నీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళికతో పట్టణ ప్రజల దాహార్తి తీర్చాలని సూచించారు. మీకు ఏ కష్టం వచ్చినా నేరుగా నన్ను సంప్రదించాలని తెలిపారు. కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని వారి సంక్షేమం అభివృద్ధి కోసం ఎంత దూరమైనా వెళ్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ సప్లై సభ్యులు జక్కె కరుణాకర్ ప్రవీణ్ రెడ్డి ఉపేందర్ దొడ్డే రత్నాకర్ స్వామి పోతుల జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు ట్రాక్టర్లు స్వాధీనం.. యజమానులు, డ్రైవర్లపై కేసులు



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం):** అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తూ కరీంనగర్ వైపు వస్తుం డగా, మగ్దుంపూర్ గ్రామం వద్ద విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. అనంతరం వారిని కరీంనగర్ గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా కరీంనగర్ గ్రామీణ పోలీస్ స్టేషన్ వృత్తాధికారి నిరంజన్ రెడ్డి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, యజమానులు, ఐదుగురు డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. ట్రాక్టర్లు, నిందితులను తదుపరి చర్యల నిమిత్తం న్యాయస్థానానికి హాజరుపరుస్తామని తెలిపారు. గత కొద్ది రోజులుగా గొల్లపల్లి మానేరు వాగు పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు గుర్తించి ఇప్పటికే పలు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రెండోసారి పట్టుబడిన వారి పై రెవెన్యూ అధికారుల ద్వారా లక్ష రూపాయల వరకు జరిమానా విధించే చర్యలు తీసుకుంటున్నప్పటికీ, అక్రమ కార్యకలాపాలు ఆగడం లేదని తెలిపారు. ఇకపై ఇసుక దందాకు పాల్పడే దళారులు మరియు వారికి సహకరించే వారిపై అవసరమైతే నిర్బంధ చట్టాల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

## గోదావరి పవిత్రతకు 'శుభ్రత - శంఖారావం'

**పార్టీలకతీతంగా సహకరించాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**పుష్కరాల ప్రణాళికలకై 27న కన్సల్టెన్సీ బృందం రాక**



**ధర్మపురి ఫిబ్రవరి 24( నినాదం) :** గౌతమ మహర్షి తపస్సుతో అవతరించిన పావన నది గౌతమి. గోదావరి నదిగా ప్రసిద్ధి చెందింది. దక్షిణ గంగా అని ప్రసిద్ధి చెందిన గౌతమీ పుణ్యనది. ఈనదిని దర్శించినా, స్పర్శించినా,నదిలో స్నానం చేసినా పాప విముక్తి లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి గోదా వరి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ధర్మపురిలో దక్షిణం వైపు ప్రవహిస్తూ భక్తుల కోర్కెలు తీరుస్తున్నది. ఆధు నిక కాల పరిస్థితులు నది తీరాన అపరిశుభ్రం వాతావరణాన్ని సృష్టించి పవిత్రను దూరం చేస్తున్న సమయం "అపర భగీరథుడిగా "గోదా వరి నది పరిశుభ్రతకు కంకణబద్ధులై య్యారు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ .గోదావరి నది పరిశుభ్రతకు ధర్మపురి నుంచి శుభ్రత శంఖారావం మోగించారు. గోదావరి పవిత్రతను కాపాడటానికి ధర్మపురి నుంచి మహా ఉద్యమం ప్రారంభమైంది. "స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గో దావరి.." అనే నినాదంతో రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గోదావరి తీరంలో స్వచ్ఛ కార్యక్రమానికి మంగళవారం శ్రీకా రం చుట్టారు. రాజకీయాలకు అతీ తంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

**భక్తుల బాధ్యత కూడా తక్కువ కాదు**

ధర్మపురి క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో గోదావరి పరిశుభ్రత అత్యంత కీలకమని మంత్రి స్పష్టం చేశారు. పాత బట్టలు, పూజా సామగ్రి, ప్లాస్టిక్ వస్తువులు గోదావరిలో వేయడం వల్ల నది కలుషితం అవుతోందని, సూచించిన ప్రదేశాల్లోనే వ్యర్థాలను వేయాలని భక్తులను కోరారు. "గోదావరి పవిత్రత కాపాడటం అంటే మన భారతీయ సంస్కృతిని కాపాడటమే" అని మంత్రి స్పష్టం చేశారు.

**స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు ముందుకు రావాలి**

గోదావరి తీరం ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉండాలంటే స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు చొరవ చూపా లని మంత్రి విజ్ఞప్తి చేశారు. ధర్మపురిలో పుట్టి పెరిగినవారు తమ జన్మ భూమికి రుణం తీర్చుకునే విధంగా స్వచ్ఛ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**పుష్కరాల దృష్ట్యా ముందస్తు చర్యలు**

2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అభివృద్ధి పనుల అంచనాల కోసం ఈనెల 27న ప్రభుత్వం నియమించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు ధర్మపురికి రానున్నారని వెల్లడించారు. దేవా లయ అభివృద్ధికి సంబంధించి ఆగమశాస్త్రాను సారం స్థానిక బ్రాహ్మణులు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. పట్టణాభివృద్ధిలో భాగంగా పట్టణ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అగ్రహారం పెద్దలు తమ తమ సూచనలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

**డ్రైనేజీ, డంపింగ్ యార్డ్ సమస్యలకు పరిష్కారం**

ధర్మపురి పట్టణంలో మిగిలిన డ్రైనేజీ పనులను త్వరలో పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డ్ సమస్యకు కూడా త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని స్పష్టం చేశారు.

**365 రోజులు స్వచ్ఛ సేవ**

మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి మాట్లాడుతూ మంత్రి సహకారంతో "స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి.." కార్యక్రమాన్ని సంవత్సరం పొడవునా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మొదటి రోజే సుమారు వంద మంది స్వచ్ఛందంగా పాల్గొనడం ఉత్సాహాన్నిచ్చిందని ఆమె అన్నారు. ధర్మపురి తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న ప్రజా ప్రతినిధులు వేముల రాజు, సంగి ఆనంద్, పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## ఫలించిన ఉద్యమకారుల పోరాటం.. స్పందించిన ప్రభుత్వం



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి జైలు జీవితం అనుభవించిన ఎంతోమంది ఉద్యమకారుల ఆవేదనను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకోవడం సంతోషంగా ఉందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంజీవరెడ్డి మాట్లాడుతూ ఉద్యమకా రులకు ఇంటి స్థలాల పై ప్రభుత్వం ప్రకటన చేయడం హర్షించదగ్గ విషయమని తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించి నందుకు వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలం గాణ ఉద్యమ కారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీ వరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడెడ్ల కుమారస్వామి మాట్లాడుతూ.. రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాదులో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ఉద్యమకారులను ఈ నెలలోనే తీపి కబురు వినిపిస్తామని చెప్పడం సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులైన మంత్రి పొన్నం ప్రభాకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు, అదేవిధంగా సోమవారం హైకో ర్టులో తెలంగాణ ఉద్యమకారులు ఇచ్చిన పిటిషన్ పై హైకో ర్టులో ఇంటి స్థలాలు, పెన్షన్ జడ్జిమెంట్ అనుకూలంగా రావడం శుభ సూచికం అని తెలిపారు. తెలంగాణ ఉద్య మంలో పాల్గొన్న వారికి తీర్పు రావడం పై తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ఛైర్మెన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇంకా రావాల్సిన పథకాలు ఒక్కొకటి త్వరలో ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడెడ్ల కుమార్‌స్వామి, పాకాల మల్లారెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైకుంఠం, ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావు, బాబురావు, మిల్కూరు మల్లారెడ్డి, నాగిరెడ్డి, కూనమల్ల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి మల్లాడి మల్లారెడ్డి,నీల నాగరాజు, కనవేని సతీష్, అక్క పెల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

**భయంతో కాకుండా బాధ్యతతో పరీక్షలు రాయండి**

**పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోండి**

**మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్**



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం) :** నేటి నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కష్టపడి చదువుకున్న విద్యార్థులు పరీక్షలు వస్తున్నాయంటే ఆందోళనకు గురవుతారని అలాంటి ఆందోళనల కు గురికాకుండా ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాసి విజయం సాధించాలని ఆయన కోరారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమని పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన వచ్చే నష్టం ఏమీ లేదని ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంతో ముందడుగు వేసి జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. పరీక్ష వ్రాసే సమయంలో టెన్షన్ కు గురి కావద్దని ప్రశాంతంగా ఆలోచించి పరీక్షలు రాస్తే ఫలితం అనుకూలంగా వస్తుందని తెలిపారు. పరీక్ష కేంద్రానికి ముందుగానే చేరుకుంటే ఇబ్బంది ఉండదని చివరి క్షణంలో ఆత్రుత పడుతూ రావద్దని తెలిపారు.


**విద్యార్థులకు సహకరించండి..**

పరీక్షలు రాసే హడావుడిలో విద్యార్థులు రోడ్లపై వస్తున్నా వాహనదారులను లిఫ్ట్ అడుగుతారని వారి పరిస్థితిని అర్థం చేసుకొని వారికి సహకరించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావద్దని వారికి ధైర్యం చెప్పి పంపాలని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థులందరికీ శుభం జరగాలని వారికి ఆల్ ది బెస్ట్ చెబుతున్నట్లు ప్రశాంత్ కుమార్ తెలిపారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**రోడ్డు భద్రత కోసం కరీంనగర్ పోలీసుల ప్రత్యేక కార్యక్రమం**

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం):** రోడ్డు ప్రమాదాల నివారణకు, డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో డ్రైవర్లందరికీ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు భద్రత మెరుగుదలకు చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్పష్టమైన దృష్టి సురక్షిత ప్రయాణానికి అత్యంత అవసరమని, కంటి సమస్యల వల్ల సంభవించే ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఆయన వివరించారు. మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఈ శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రైవేట్ వాహనాలు, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు, ఆటోలు, భారీ వాహనాల డ్రైవర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. శిబిర వివరాలు... ఫిబ్రవరి 27, 2026 వేదిక, అస్త్ర కన్వెన్షన్ హాల్, కరీంనగర్ పోలీస్ ప్రధాన కార్యాలయం. నిర్వాహకులు, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్, కరీంనగర్, పరిసర ప్రాంతాల డ్రైవర్లు నిర్దేశిత తేదీన హాజరై నిపుణ వైద్యులతో కంటి పరీక్షలు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణలో ఉన్న భారతీయ పోలీసు సేవాధికారి సోహం సునీల్, సహాయ పోలీసు కమిషనర్లు వెంకటస్వామి, విజయకుమార్, శ్రీనివాస్, శ్రీనివాస జి, రమేష్, సతీష్ తదితరులు, ఇన్స్పెక్టర్లు రామ్ చందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో బాలిక మృతి

**చేవెళ్ల, ఫిబ్రవరి 24( నినాదం ):-** అడవి పందుల నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు వేసిన విద్యుత్ కంచె తగిలి తమ్ముడి కూతురు మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం చేవెళ్ల మండలం మిర్జాగూడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మిర్జాగూడ గ్రామానికి చెందిన ఇబ్రహీంపల్లి యాదయ్య – అనిత దంపతులకు కుమార్తె వర్షిణి (07), కుమారుడు రుత్విక్ (05) ఇరువురు సంతానం. పెద్దమ్మ మౌనికతో కలిసి పొలం వద్ద కు వెళ్లారు. కాగా ఇద్దరు పిల్లలు ముందుగా పరుగెత్తారు. అడవి పందుల నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు పెదనాన్న మల్లేష్ వేసిన విద్యుత్ కంచె వీరికి తగిలింది.

## అకాల వర్షం.. రైతులకు అపార నష్టం

**ఈదురు గాలులతో నేలకొరిగిన మొక్కజొన్న**

**రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము**



**జమ్మికుంట, ఫిబ్రవరి 24 (నినాదం):** రైతుపై ప్రకృతి మరొకసారి కన్నెర్ర చేసిందని సోమవారం ప్రకృతి విలయ తాండవం తో ఇల్లంతకుంట మండలం లోని రైతులకు అపార నష్టం జరిగిందని తెలంగాణ రైతు సంఘం సహాయ కార్యదర్శి చెల్పూరి రాము అన్నారు. మంగళవారం మండలంలోని బూజునూరు, చిన్న కోమటిపల్లి, సిరిసేడు, టేకుర్తి గ్రామాలలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము. మాట్లాడుతూ ఇల్లంతకుంటలో సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల విచ్చడం వల్ల సుమారు 350 ఎకరాల వరకు మక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఈదురు గాలులతో వేల ఎకరాల పంట పొలాలు నష్టపోవడం వలన రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం అనావృష్టి వలన నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులందరి తో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చింతల కౌశిక్, వెంకట్రాజ్యం, లచ్చయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడంపై హర్షం

**-తెలంగాణ ప్రభుత్వ క్యాష్‌లెస్ ఆరోగ్య పథకానికి కరీంనగర్ జేఏసీ అభినందనలు**



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం):** కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన నగదు రహిత ఆరోగ్య పథకంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రివర్గానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల సంఘం అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రూ.1056 కోట్లతో ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్ ఏర్పాటు చేయడం, ఉద్యోగుల వాటాకు సమానంగా ప్రభుత్వ భాగస్వామ్యం కల్పించడం ప్రశంసనీయమన్నారు. రాష్ట్రంలోని సుమారు 17 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని తెలిపారు. అదనంగా, 7.5 లక్షల మంది ఉద్యోగ పెన్షనర్లకు ప్రమాదవశాత్తు మరణం సంభవించినట్లయితే రూ.1.20 కోట్ల ఉచిత బీమా, 60 ఏళ్ల లోపు సహజ మరణం చెందిన ఉద్యోగులకు రూ.10 లక్షల బీమా వర్తింపజేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్ నిధులను ఇతర సంక్షేమ కార్యక్రమాలకు మళ్లించకుండా, కేవలం ఉద్యోగుల ఆరోగ్య రక్షణకే వినియోగించాలని జేఏసీ నాయకులు కోరారు. పూర్తిస్థాయి నగదు రహిత, పరిమితిలేని వైద్య విధానం అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, ఉద్యోగులందరికీ డిజిటల్ ఆరోగ్య కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పెండింగ్ బకాయిలు, జీపీఎఫ్, బీమా, పెన్షన్ ప్రయోజనాల నిధుల వినియోగంపై నెలకొన్న అనుమానాల నేపథ్యంలో, ఈ ట్రస్ట్ నిధుల వినియోగంపై పారదర్శక హామీ ఇవ్వాలని వారు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీవోల సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ సహా వివిధ ఉద్యోగ, పెన్షనర్ సంఘాల జిల్లా నాయకులకు కరీంనగర్ జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 22వ డివిజన్‌కు నూతన ట్రాక్టర్ కేటాయింపు


**-పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుదలకు చర్యలు మేయర్, కమిషనర్‌కు కార్పొరేటర్ కృతజ్ఞతలు**

**- కార్పొరేటర్ బండ రమణారెడ్డి**

**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 22వ డివిజన్‌లో చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన ట్రాక్టర్‌ను కేటాయించారు. మంగళవారం ట్రాక్టర్‌ను మేయర్ కోలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్‌లో చెత్త సేకరణకు వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి వాహన అవసరాన్ని తమ దృష్టికి తీసుకురాగానే ట్రాక్టర్‌ను కేటాయించినట్లు పేర్కొన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా కొనసాగేందుకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. డివిజన్ అవసరాలను వెంటనే పరిష్కరించిన మేయర్ కోలగాని శ్రీనివాస్‌తో పాటు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్కు కార్పొరేటర్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేష్, గుగ్గిల్లపు రమేష్, వంగల పవన్, పెద్దపల్లి జితేందర్, మొండన్న, ఎన్నం ప్రకాష్, వేముల చంద్రశేఖర్, వెంకటేష్తో పాటు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**-టిడబ్ల్యూజేఎఫ్ 2026 డైరీని ఆవిష్కరించిన కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం):** సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదని పమేలా సత్పతి పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సమాఖ్య (టిడబ్ల్యూజేఎఫ్) 2026 సంవత్సర డైరీని మంగళవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తారని తెలిపారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, అందులో తాను కూడా ముందుంటానని స్పష్టం చేశారు. జర్నలిస్టుల డైరీని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకుడు లక్ష్మణ్ కుమార్‌లకు టిడబ్ల్యూజేఎఫ్ డైరీని సమాఖ్య ప్రతినిధులు అందజేశారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడు బాపూరావు మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సమాఖ్య ముందుండి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పి.ఎస్. రవీంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, పోలీస్ కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వెలిచాల



**-కరీంనగర్ అభివృద్ధి, శాంతిభద్రతలపై చర్చ**

**కరీంనగర్, ఫిబ్రవరి 24(నినాదం):** కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు, ఇటీవల ఎన్నికైన కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మరియు పోటీ చేసిన అభ్యర్థులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పాతి , పోలీస్ కమిషనర్ గౌష్ ఆలంలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులు వారికి పూల మొక్కలను అందజేశారు. అనంతరం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, శాంతిభద్రతల పరిస్థితులపై చర్చించారు. కరీంనగర్ జిల్లా రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్న నేపథ్యంలో, మరింత ప్రగతికి దోహదపడే వినూత్న కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరాన్ని రాజేందర్ రావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో శాంతిభద్రతలు సమ ర్థంగా కొనసాగుతున్నాయని, పోలీస్ కమిష నర్ గౌష్ ఆలం కృషి ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, అభ్యర్థులు, నాయకులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గురుకులం వద్ద బస్సులు ఆపాలని వినతి

**ధర్మారం:ఫిబ్రవరి 24 (నినాదం):** మండలంలోని మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాల–కళాశాల వద్ద మహాలక్ష్మి పథకం ప్రారభం అయినప్పటి నుండి ఆర్టీసీ బస్సులు ఆపడం లేదని దానివల్ల పాఠశాలకు చేరుకోవడం లేటు కావడంతో టీచర్లు తంబ్ వేయలేక పోతున్నారని, రాత్రి 9తరువాత నైట్ స్టే అనంతరం టీచర్లు ఇంటికి వెళ్లేందుకు పత్తిపాక ఎక్స్ రోడ్ వరకు నడిచి వెళ్తున్నందున వారికీ భద్రత లేకుండా పోయిందని వినతి పత్రంలో తెలిపారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వివిధ పరీక్షల నిమిత్తం, ఆరోగ్య సమస్యలపై హాస్పిటల్ వెళ్లాలంటే ఇబ్బంది పడున్నారని వారి సౌకర్యార్థం పాఠశాల వద్ద ఆర్టీసీ బస్సులు నిలుపాలని ఆ పాఠశాల పేరెంట్స్ కమిటీ మాజీ చేర్మెన్ సుంచు మల్లేశం మంగళవారం కరీంనగర్ లోని వన్ డిపో మేనేజర్ విజయలక్ష్మికి వినతి పత్రం అందించగా, ఆమె సానుకూలంగా స్పందించిందని మల్లేశం అన్నాడు.

## నృసింహ సన్నిధిలో మాజీ సీబీఐ జేడీ ప్రత్యేక పూజలు

**ధర్మపురి ఫిబ్రవరి 24(నినాదం):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ మంగళవారం దర్శించుకు న్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అర్చకులు, సంప్రదాయపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో . వేదమంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపిన ఆయనకు అర్చకులు వేదాశీ ర్వచనాలతో తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థానం అర్చకులు వేదపండితులు ఆలయ చరిత్ర, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. మాజీ జేడీ దర్శనంతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. స్థానిక భక్తులు ఆయనతో కలిసి ఫోటోలు దిగినట్లు సమాచారం. పుష్కరాలు సమీపిస్తున్న తరుణంలో దేవస్థాన అభివృద్ధి , పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో మాజీ జేడి ధర్మపురి దేవాలయాన్ని సందర్శించడంతో పలు ఆసక్తికర అంశాలు స్థానికంగా చర్చకు దారితీస్తున్నాయి.



## బ్రహ్మోత్సవ వైభవానికి ఆహ్వానాల పరంపర

**ధర్మపురి ఫిబ్రవరి 24( నినాదం):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 27 వ తేదీ శుక్రవారం నుండి ప్రారంభవుతున్న నేపథ్యంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేయవలసిందిగా కోరుతూ దేవస్థానం అర్చకులు అధికారులు , సిబ్బంది మంగళవారం హైదరాబాద్‌లో పలువురు అధికారులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఎండోమెంట్ మినిస్టర్ కొండ సురేఖ ఎండోమెంట్ కమీషనర్ హరీశ్ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రిన్సిపల్ సెక్రటరీ రెవెన్యూ ఎండోమెంట్ శైలజా రామయ్యర్,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెం డెంట్ అలువాల శ్రీనివాస్, ఆలయ పండితులు ప్రవీణ్, బొజ్జా రాజు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి బ్రహ్మోత్సవాలకు రావాలనివిన్నవించారు.

# మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పది పరీక్షలు

## రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం):** మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల విషయమై మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇందుకుగాను ఆయా శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపును ఇచ్చిందని, తర్వాత పరీక్షకు హాజరయ్యే వారిని ఎట్టి పరిస్థితులలో అనుమతించరని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 109 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో రెగ్యులర్,ప్రయివేట్ విద్యార్థులు మొత్తం కలుపుకొని 19835 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. పరీక్షల సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రధాన ద్వారం వద్ద తనిఖీకి మనుషులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించడం జరగదని, అందువల్ల పరీక్ష కేంద్రం వద్ద క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన బస్సులు నిర్వహించాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పంచాయతీ అధికారి శానిటేషన్ చూడాలని, మిషన్ భగీరథ అధికారులు తాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్యశాఖ ప్రథమ చికిత్స సౌకర్యాలతో ఏఎన్ఎం లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు జరిగే రోజున చుట్టుపక్కల ఉండే జిరాక్స్ కేంద్రాలు అన్ని మూసివేయాలని, పరీక్షలు జరిగే రోజున మధ్యాహ్నం 1 గంట వరకు జిరాక్స్ కేంద్రాలను తెరవవద్దని ఆయన కోరారు. ఆయా శాఖల అధికారులు పరీక్ష కేంద్రాలను ముందే సందర్శించి అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## కౌన్సిలర్ బైరు శైలేందర్‌కు సన్మానం



**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 24 (నినాదం) :** సూర్యాపేట పట్టణం 37వ వార్డు కౌన్సిలర్ గా రెండవసారి విజయం సాధించిన మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైరు శైలేందర్ గౌడ్‌ను మంగళవారం టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ (ఓబిసి) బెంజారపు రమేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను శాలువతో సత్కరించారు.

## వాయిల సింగారంలో విద్యుత్ ప్రజాబాట




**కోదాడ, ఫిబ్రవరి 24 (నినాదం):** అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో విద్యుత్ అధికారులు మంగళవారం విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్తు తీగలకు అనుకున్న కొమ్మలను తొలగించిన అధికారులు.. అనంతరం గ్రామంలో పలు విద్యుత్ సమస్యలను సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఏఈ సీతారాం నాయక్ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ



**కోదాడ, ఫిబ్రవరి 24 (నినాదం):** విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని మునగాల మండలం సీతానగరం గ్రామ ఉపసర్పంచ్ వరికుప్పల ఎల్లయ్య సూచించారు. మంగళవారం సీతానగరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు , పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, పాఠశాల క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతి కార్యదర్శి నవిత మూడో వార్డు మెంబర్ పుల్లూరు ఉపేందర్ , సీనియర్ జర్నలిస్ట్ పడిశాల నాగరాజు , పడిశాల ఉదయ్ విద్యార్థిని ,విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లా పరిధిలోని మొత్తం 08 పరీక్ష కేంద్రాల్లో(భూపాలపల్లి 02, కాటారం 02, చిట్యాల 02, మహాదేవపూర్ 01, తాడిచర్ల 01) ఈనెల 25 నుండి మార్చి 18 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేదమన్నారు. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఆయన హెచ్చరించారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**కమలాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కమలాపూర్ సి ఐ పి నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం వాహన దారులకు గమ్యస్థానాలకు క్షేమంగా చేరు అనే కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ నవన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించడంవల్ల అనుకోకుండా జరిగే ప్రమాదంలో క్షేమంగా ఉంటారని తెలిపారు. ఈ మధ్య కాలంలో ద్విచక్ర వాహనాలకు జరిగిన రోడ్డు ప్రమాదలలో హెల్మెట్ దరించక పోవడంతో తలకు తీవ్ర గాయాలు కావడంతో మృతి చెందిన వారే ఎక్కువ అని చెప్పారు. .వాహన దారులు తమ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటుగా వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. అతి వేగంగా వాహనాలు నడపవద్దని అన్నారు. అదేవిదంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దని తెలిపారు. రోడ్డుపై వెళుతున్నప్పుడు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎ మధు, వి దిలిప్,కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, స్థానిక ప్రజలు, వాహన దారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటినుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

## రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 3 సిట్టింగ్ స్క్వాడ్స్‌తో పకడ్బందీ ఏర్పాట్లు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 24 (నినాదం):** 2025-26 ఇంటర్మీడియట్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఇంటర్ పరీక్షలకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 45 కేంద్రాలలో 27,714 మంది ఏర్పాటు విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రు నాయక్ పేర్కొన్నారు. అన్ని కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఇంటర్ పరీక్షలు మార్చి 18 వరకు జరుగుతాయని ఆయన తెలిపారు. ఇంటర్ పరీక్షలకు గతంలో ఉన్న ఒక నిమిషం నిబంధనలను తొలగించడం జరిగిందని ఐదు నిమిషాల సమయం సడలింపు ఇచ్చారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని, పరీక్ష హాజరై విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని ఆయన తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ కేటగిరీలో 11,802 మంది విద్యార్థులు, ఒకేషనల్ 2,117 ఇది విద్యార్థులు పరీక్ష హాజరుకానున్నారని, ఇంటర్ ద్వితీయ సంవత్సరం జనరల్ 11,733 మంది విద్యార్థులు ఒకేషనల్ 2,248 మంది విద్యార్థులు హాజరుకానున్నారు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం డిఇసి కమిటీ తో పాటు హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేశామని, ఈ కమిటీలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా డిఐఈఓ కన్వీనర్ గా ఎస్ పి సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఇద్దరు సీనియర్ ప్రిన్సిపాల్ తో పాటు మరో ఇద్దరు ప్రిన్సిపాల్ తో డిఇసి కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. రెండు ఫ్లేయింగ్ స్క్వాడ్స్, మూడు సిట్టింగ్ స్కాట్స్ తో పకడ్బందీ ఏర్పాట్లను నిర్వహించినట్లు పరీక్ష కేంద్రాల పరిసరాలు జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, జిరాక్స్ సెంటర్,యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు.

# ములుగుపల్లి పాఠశాలకు అవార్డు

## హర్షం వ్యక్తం చేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు



**మహాముత్తారం, ఫిబ్రవరి 24(నినాదం):** స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ 2025-26 రేటింగ్ లో మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విభాగంలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయిలో అవార్డుకు ఎంపికైంది. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, డిఈఓ రాజేందర్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం అందుకోవడం గర్వంగా ఉందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబశివ రావు హర్షం వ్యక్తం చేశారు. మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ ఎడ్యుకేషన్ ద్వారా వివిధ ఉన్నత పాఠశాలలకు నీటి వసతి మరుగుదొడ్లు హ్యాండ్ వాష్ బిహేవియర్ చేంజ్ కెపాసిటీ బిల్డింగ్ మిషన్ లైఫ్ కార్యక్రమాలలో రేటింగ్ ఇవ్వడం జరిగిందని, ఈ క్రమంలో ములుగు పల్లి ఉన్నత పాఠశాల 94.40 శాతంతో జిల్లాలోనే అగ్ర స్థానంలో నిలిచిందని హెచ్ఎం తెలిపారు. జిల్లా స్థాయి అవార్డు రావడం పట్ల మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి గ్రామ సర్పంచ్ పురుషోత్తం సునీత శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం దాసరి రాజేంద్ర ప్రసాద్ ఏ అనిల్ నాయక్ సక్కరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి సుంకు చంద్ర కళ పెనుకుల యాదగిరి గొంతి సుధాకర్ రెడ్డి పోడేటి వెంకటేశ్ ఆర్ట్ టీచర్ బోనాల వెంకటేష్ సి ఆర్ పి బాబు రెడ్డి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## బిట్స్ హైస్కూల్‌లో షీటీం అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిట్స్ హై స్కూల్‌లో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు షీ టీం, భరోసా సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఫజల్ ఖాన్ గుడ్ టచ్--బ్యాడ్ టచ్, స్ట్రీట్ హరాస్మెంట్, సైబర్ భద్రతపై విద్యార్థులకు వివరించారు. అపరిచితుల ఫోన్, వీడియో కాల్స్‌కు స్పందించ వద్దని, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహిళలు, విద్యార్థినులకు వేధింపులు ఎదురైతే 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో 100కు, సైబర్ నేరాల కోసం 1930కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన




**అమరచింత, ఫిబ్రవరి 24, (నినాదం):** పరీక్షలకు ఎలా సిద్ధం అవ్వాలి అనే అంశంపై ప్రముఖ సైకాలజిస్ట్ కరుణ శ్రీ మంగళవారం అమరచింత మండలం మస్తిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి? జ్ఞాపకశక్తి చిట్కాలు టిప్స్ ఏమిటి ? సిలబస్ ని ఏ విధంగా చదవాలి? అనే అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు సమాధాన పత్రాలను ఎలా మొదలు పెట్టాలి ఎలా వ్రాయాలి అని అంశాన్ని కరుణశ్రీ విద్యార్థిని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. పరీక్షలు అంటే భయపడవద్దని రోజువారి లాగే చదవాలని ఆందోళన చెందవద్దని పరీక్ష రోజున శాంతంగా ఉండాలని అప్పుడే సత్ఫలితాలు విజయావకాశాలు మీ ముంగిట ఉంటాయని ఆమె విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటన్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పసికందు మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

**కమలాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం):** రెండు నెలల పసికందు మృతికి కారణమైన అరెస్ట్ చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి శిక్షించాలని కోరుతూ మండల రజక సంఘము ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ కూడలి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రజక సంఘము నాయకులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబానికి చెందిన కుటుంబంపై దాడిచేసి రెండు నెలల పసికందు మృతికి కారణమైన, అగ్రవర్ణాలకు చెందిన 8 మంది పై హత్య కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. నిష్పక్షపాతంగా, వేగంగా కేసు దర్యాప్తు చేయాలన్నారు. మృతి చెందిన కుటుంబానికి ఏక్స్ గ్రెసియా ఇవ్వాలన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. బి సి ల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘము జిల్లా కార్యదర్శి కోడెపాక రవిందర్, నాయకులు మిరుపురి విజయ్, అవునూరి తిరుపతి, మొగిలి, వైనాల సాంబయ్య, వైనాల సుభాష్,కిషన్, కొలిపాక సురేష్, కొలిపాక శంకర్, అవునూరి శ్రీకాంత్, వినోద్,రావుల సదయ్య, కొత్తకొండచిన్న కొమురయ్య, యాదగిరి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పథకాలు సాధించటం అభినందనీయం

## ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నల్లగొండ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (నినాదం):** తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో మెడల్స్ సాధించి న సిబ్బందిని నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గే మ్స్ మీట్ -- 2026 పోటీలు ఫిబ్రవ రి 16 నుండి 21 వరకు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మరియు సైబరా బాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వ హించబడ్డాయి. ఈ క్రీడా పోటీలలో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖకు చెందిన సిబ్బంది విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో మెడల్స్ సాధించి జిల్లా పోలీస్ శాఖకు గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గౌరవ నీ యులు నల్లగొండ జిల్లా ఎస్పీ మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందిస్తూ, వారికి మెడల్స్ అందజేశారు. విధులతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపు తూ శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు సిబ్బందిని ప్రశంసించారు. భవిష్య త్తు లో జాతీయ స్థా యి పోటీల్లో కూడా మరింత ప్రతిభ కనబ రచాలని ఆకాంక్షించారు. యాదాద్రి జోన్- పరిధిలోని వివిధ విభాగాలకు చెందిన సి బ్బంది ఈ క్రీడాపోటీలలో పాల్గొని పలు మెడల్స్ సాధించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు రాము, ఆది రెడ్డి, నాగ రాజు, ఆర్.ఐలు శ్రీని వాస్, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హజరుకావాలి

### ఇంటర్ విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** నేటినుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఏదేని సలహాలు, సందేహాలకు అలాగే పరీక్షా కేంద్రాల సమాచారం కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోలు రూం నంబర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 9705299368, మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే 8008878060 నంబరుకు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి.. వార్డుసభ్యులు సహకరించాలి



**కమలాపూర్, ఫిబ్రవరి 24 (నినాదం):** గ్రామాలు అభివృద్ధి చేసుకొని ఆదర్శ గ్రామ పంచాయతీ లుగా తయారవ్వడానికి వార్డు సభ్యులు సహకరించాలని కోరారు. గత డిసెంబర్ లో ఎన్నికైన వార్డు సభ్యులకు 5 రోజుల పాటు జరిగే శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. మండల కేంద్రంలో గల రైతు వేదికతో పాటుగా 11గ్రామాలకు శనిగరం గ్రామ రైతు వేదికలో జరుగుతున్న మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ వార్డ్ సభ్యులు అందరు ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరై, పలు అంశాలను అవగాహన చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల పనితీరు, గ్రామపంచాయతీకి గల అధికారాలను తెలుసుకోవలన్నారు. వార్డ్ సభ్యుల పాత్ర, తమ వార్డును అభివృద్ధి చేసుకోవడంలో సహకరిస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కూడా సహకరించాలన్నారు. వీరి పదవి కాలంలో తప్పనిసరిగా వారి గ్రామపంచాయతీని ఆదర్శ గ్రామపంచాయతీ గా తయారయ్యే విధంగా చేయుటంలో నూటికి నూరు శాతం వార్డు సభ్యులు సహకరించాలని తెలిపారు. వార్డ్ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో వారికి గల సందేహాలను నివృత్తి చేసుకొని గ్రామపంచాయతీ ల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డీఎల్ పిఓలు రవిబాబు, గంగా భవాని, ఎంపీడీఓ జి బాబు, ఎంపిఓ చేతన్ రెడ్డి, టిఓటిలు రవిందర్, లక్ష్మణ్, రాజు, తిరుపతి, శ్రీనివాస్, రాజ్ కుమార్,శరత్, వెంకటేష్,పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జలజక్క మరణం కళారంగానికి తీరని లోటు

## డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్



**డోర్నకల్ /మరిపెడ ఫిబ్రవరి 24(నినాదం):** మలిదశ తెలంగాణ ఉద్యమగాయని రచయిత్రి జలజక్క అకాల మరణం కళాకుటుంబాలలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని, క్యాన్సర్ మూలంగా ఆమె మరణించడం, కళాకారుల్లో తీవ్ర విషాదాన్ని నింపిందని డిపిఆర్వో రాజేంద్రప్రసాద్, సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. మహబూబాబాద్‌లోని అమరవీరులస్థూపం వద్ద జలజక్క చిత్రపటం ఎదుట నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి,మెప్మా అధికారిని కళాకారులు కోమిరే వెంకన్న, గడ్డం రాజమౌళి, రవీందర్ గౌడ్, బండ వెంకన్న, ఐలేష్ కుమార్, భరత్, యుగేందర్, పరమేష్,ప్రవీణ్ కుమార్, బిక్షపతి, కవిత,అశ్విని, కీర్తి, పాల్గొన్నారు.

# భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు జైలు

- రెండేళ్ల కారాగార శిక్ష
- రూ.3వేల జరిమానా విధింపు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** పెండ్లి అయినా ఏడు సంవత్సరాలు అయిన కూడా పిల్లలు పుట్టడం లేదని నిత్యం భార్యను కొడుతూ చిత్రహింసల పెడుతున్న సందర్భంగా తట్టుకోలేక భార్య క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితుడికి భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి ఏ. నాగరాజు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళ్తే...జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అంబాల వెంకటయ్య తన కూతురు శైలజ ను అదే గ్రామానికి చెందిన కాల్వ రాజు ఇచ్చి2010లో పెళ్లి చేశాడు. పెళ్లయిన ఏడు సంవత్సరాలకు కూడా పిల్లలు కావడం లేదని భార్య శైలజను నిత్యం చిత్రహింసలు పెడుతుండేవాడు. ఆ చిత్ర హింసలు భరించలేక శైలజ 2017 ఏప్రిల్ 23న క్రిమిసంహారక మందు తాగి అపస్మారిక స్థితిలోకి వెళ్లింది. అపస్మాక స్థితిలో ఉన్న శైలజను మహాదేవపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా మెరుగైన చికిత్స కోసంఎంజీఎం హాస్పిటల్ లో చేర్పించగా అదే రోజు పరిస్థితి విషమించి మృతి చెందింది. ఈ క్రమంలో మహాదేవపూర్ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, కేసులలో సమగ్రమైన దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులలో సమర్థవంతంగా వాదనలు వినిపించిన అడిషనల్ పబ్లిక్ పాసిక్యూటర్ ఎండి రఫిక్ , అప్పటి ఎస్‌హెచ్ఓ బెల్లం సత్యనారాయణ పర్యవేక్షణలో,కోర్టు లైజనింగ్ ఆఫీసర్ వెంకన్న, సీడీఓ సంపత్ రెడ్డి లు,సాక్షిని కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. కాగా ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పని చేసిన అధికారులను జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఇసుక స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలి

**ప్రత్యేక కమిటీలో పర్యవేక్షణ చేయాలి**

**అక్రమ రవాణా చేస్తే వాహనాలు సీజ్ చేయాలే**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్, టిజి ఎండిసి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, కొడవటంచ దేవాలయ జాతర ఏర్పాట్లు, రైతులు యూరియా కొరకు యాప్ ద్వారా బుకింగ్ చేయుట తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, టిజి ఎండిసి శాఖలతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణాను సిసి కెమెరాల ద్వారా నిఘా పెట్టాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలించినట్లయితే తక్షణమే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి రిమాండ్ చేయాలని స్పష్టంచేశారు. ఇసుక రవాణాకు నంబర్లు లేని వాహనాలకు అనుమతి లేదని, డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని తెలిపారు. ఇసుక నియోజకవర్గ ప్రజల అవసరాలకే వినియోగించాలని జిల్లా దాటి ఇసుక తరలించరాదని తెలిపారు. ట్రాక్టర్ల ద్వారా మాత్రమే రవాణా చేయాలని, ఇసుక తవ్వకాల్లో యంత్రాలు వాడకూడదని, మనుషులను వినియోగించాలన్నారు. అక్రమ నిల్వలు గుర్తించిన వెంటనే సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను కూపన్ల విధానంలో సరఫరా చేయాలని ఎమ్మెల్యే సూచించారు. తప్పుడు పత్రాలు సమర్పించినట్లయితే సంబంధిత వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని హెచ్చరించారు. ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్నకొడవటంచ దేవాలయ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య చర్యలు, తాగునీరు, ఆరుగుదొడ్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు. జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మైనింగ్ ఏడి జయరాజ్, టీజీఎండిసి పిఓ రామకృష్ణ,నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఉంటే కష్టం.. లేకుంటే నీ ఇష్టం..!



**డబుల్ లబ్దిదారులతో ఎమ్మెల్యే వైకుంఠ పాలి**

**వసతుల కల్పన కలేనా..?**



**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 24 నినాదం :** బసవన్న ముందు పల్లేరు కాయలు పోసి తింటే నీకు పాపం, తినకపోతే నాకు పాపం అన్నట్టు ఉంది ఎమ్మెల్యే పట్టణ పేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితి. జగిత్యాల అర్బన్ ఇల్లు లేని నిరుపేదల జీవితాలతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వైకుంఠపాళి ఆడుతున్నారు. 4360 బెడ్ రూములు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ఇప్పటివరకు వాటికి మౌలిక వసతుల కల్పన జరగకపోవడంతో లబ్ధిదారులు అనేక అవస్థలు పడుతున్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 70 లక్షల రూపాయలు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు రూపాయి ప్రయోజనం కలుగలేదు. బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం తప్పిదమా..? సౌకర్యాలు కల్పిస్తానని తీసుకొచ్చిన ఎమ్మెల్యే తప్పిదమా? విరసి నూకపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల అవస్థలు వర్ణనాతీతం ఈ మేరకు జగిత్యాల మున్సిపాలిటీ 39 వ వార్డు మాజీ కౌన్సిలర్ అనుమల్ల జయశ్రీ కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. బెడ్ రూమ్ లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పన కల్పించాలని ఆమె వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.. దాదాపు "3 సంవత్సారాలు " అవుతున్న అక్కడ "4520" ఇండ్ల నిర్మాణం చేయగా దాదాపు "4360 'ఇండ్లను కేటాయించగా ఇంకా కేవలం" 160 " ఇండ్లు మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిసింది. ఈ 4360 ఇండ్లకు సంబందించి లబ్దిదారులందరు డిసెంబర్ 31 " 2025 లోపల ప్రతి ఒక్కరు. ఇండ్లలో నివాసం ఉండాలని మీరు ఆదేశాలు జారీచేయగా, భయపడి కొంత మంది లబ్దిదారులు వెళ్ళడం జరిగింది. కాని అక్కడ నివసించే ప్రతి ఒక్కరు ఉపాది నిమిత్తం జగిత్యాల పట్టణానికి రావల్సిన పరిస్థితి పిల్లలు స్కూలు, కాలేజీల కొరకు,పెద్దలు పని కొరకు ఏఅవసరానికైనా జగిత్యాల పట్టణానికి రావాల్సిన పరిస్థితి.కావున మీరు వీరి సమస్యను మానవతా దృక్పదంతో ఆలోచించినట్లయితే ఇక్కడ బస్సు సౌకర్యం ఏర్పాటు అనేది తొందరగా అవుతుంది. ఎందుకంటే, జగిత్యాల పట్టణానికి నూకపెల్లి మెయిన్ రోడ్ వరకు ఉన్న దూరం దాదాపు "5 కి.మీ". మెయిన్ రోడ్డు నుండి నూకపెల్లి కాలనీ వారకు దాదాపు 2 కిమీ ఉంటుంది. ఇక్కడ నుండి ఆటోలో వచ్చినట్లయితే దాదాపు రాను పోను ఒక్కొక్కరికి "200 రూ" ఖర్చు అవుతున్నది కావున అందరూ జగిత్యాల పట్టణం లోనే కిరాయి ఉండటానికి మొగ్గు చూపడం వల్ల వారి సొంతింటి కల కళగానీ మిగిలిపోమె పరిస్థితి ఏర్పాడు తున్నది కావున వెనువెంటనే "డిపో మేనేజర్" గారి దృష్టికి సమస్య తీసుకు వెళ్ళి వెను వెంటనే బస్ సౌకర్యం ఏర్పాటు చేయాలి

**పోలీస్ స్టేషన్:** నూక పెల్లి డబుల్ బెడ్రూం ల వద్ద నివసిస్తున్నా కొన్ని కుటుంబాలకు రక్షణ కరవయి సాయంత్రం "5గంటలు" దాటిందంటే బయటకు రాని పరిస్థితి ఎందుకంటే కొంత మంది అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ గొడవలు సృష్టిస్తున్నారని అక్కడున్న ప్రజలు చెప్పటం జరిగింది. మరియు ఇక్కడ మిస్సింగ్ కేసులు కూడ నమోదు అవుతున్నాయి.ఇక్కడ ఉండే మహిళలకు, ప్రజలకు రక్షణ అనేది తప్పనిసరి కావున వెంటనే ఒక "పోలీస్ స్టేషన్" ఏర్పాటు కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని లాబ్దిదారులందరి పక్షాన మా మనవి.

**మౌలిక సదుపాయాలు:** ఇక్కడ ఇంత పెద్ద అర్బన్ హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేసి దాదాపు "3 సంవత్సరాలు" గడుస్తున్నప్పటికి పూర్తి స్థాయి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం వాటర్ సప్లయి, కరెంటు అనేవి. పూర్తి స్థాయిలో ఏర్పాటు కాలేదు. వీటన్నింటినీ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని మనవి. మరియు ఇక్కడ నివసిస్తున్న ప్రజల ఇండ్ల మద్య చెత్త రిక్షా ,కాని రోడ్లు స్విపింగ్ చేయడం కానీ వీటిని మెయింటెనెన్స్, వీధి దీపాలు, పూర్తి స్థాయిలో చేయకపోవటం ప్రజలు కొంత మంది అక్కడున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ మెంటనెన్స్ సానిటేషన్ కొరకు కొంత మంది కార్మికుల నియామకం చేసినట్లు కౌన్సిల్ మీటింగ్ లో చెప్పటం జరిగింది. అక్కడ ఏ ఒక్క సానిటేషన్ వర్కర్ లేదు డ్రైన్లు క్లీన్ చేయటం, ఊడ్వటం మరియు చెత్త సేకరణ చేయకపోవడంతో ప్రజలు మురుగు కాల్వలలో లేదంటే రోడ్ల మూలల వద్ద చెత్తను వేయడం వల్ల దుర్గందం ఏర్పడి పరిసరాలు కలుషితమవుతున్నాయి. కావున వెనువెంటనే సానిటేషన్ సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అరాచకాలను ఎండగడతాం

**మాజీమంత్రి కేటీఆర్ ధ్వజం**



**నిర్మల్ ప్రతినిధి, (సోన్ ) ఫిబ్రవరి24 (నినాదం):** హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వెళ్తున్న బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు సోన్ మండలంలోని కడ్తల్ టోల్ ప్లాజా వద్ద బిఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామ్ కిషన్ రెడ్డి, జాన్సన్ నాయక్, మాజీ కౌన్సిలర్ రాజేందర్, రాథోడ్ అశోక్, జాన్ సత్య తదితరులు కేటీఆర్‌ను శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన గొడవల్లో బిఆర్ఎస్ నాయకుడు బాల్క సుమన్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తమ సొంత పార్టీ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని మండిపడ్డారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ అరాచకాలను బయటపెడతామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. మహిళలకు తులం బంగారం, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఇల్లు లేని పేదలకు ఇళ్లు ఇస్తామని అజెండాలో రాసి గెలిచిన తర్వాత మాట మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పెంచిన పింఛన్లను వెంటనే విడుదల చేయాలని, కొత్త పింఛన్లను మంజూరు చేయడంతో పాటు రైతులకు రుణమాఫీని తక్షణమే అందజేయాలని కోరారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 24(నినాదం) :** జిల్లాలో ఇంటర్మీడియట్, ప్రథమ ద్వితీయ పరీక్షల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ కె .హరిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్, ప్రథమ, ద్వితీయ సవత్సరం పరీక్షలు ఉదయం 9 నుండి మద్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయని తెలిపారు. ఇంటర్ పరిక్షల కొరకు 19 పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఒకేషనల్ కోర్సుకు చెందిన 9716 మంది విద్యార్థులు హాజరుతున్నారని తెలిపారు. పరీక్షల కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం,సరిపడ పర్నిచర్, వెలుతురు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా వుండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్ష కేంద్రం వద్ద బిఎన్ఎస్ 163 చట్టం ప్రకారం 144 సెక్షన్ ఉంటుందని పరీక్షలు జరిగే సమయాలలో జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వుంచేల చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రశ్న,జవాబు పత్రాల తరలింపులో జాగ్రత్తలు తీసుకుంటా మన్నారు. పరిక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులు, ఓ ఆర్ యస్ ప్యాకెట్లలో వైద్య సిబ్బంది వుంటారని, పరిక్ష కేంద్రంలో సెల్ ఫోన్లు, ఎలక్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సమయానికి చేరుకునేల ఆర్టిసి బస్సులు నడిచేల చర్యలు తీసుకుం టామన్నారు. పరీక్షలను ప్రశాంతంగా జరిగేల అధికారులు సమన్వయంతో పని చేసేలా పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

NINADAM CINEMA

# కల్కి-2 షూటింగ్‌లో బచ్చన్, కమల్



పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న 'కల్కి 2898 -2' సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో 'కల్కి 2' షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుంది. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న 'కల్కి 2898 ఎఆ' సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో 'కల్కి 2' షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుండగా.. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. అమితాబ్ బచ్చన్ తన బ్లాగ్ ద్వారా ఈ ఫోటోలను షేర్ చేస్తూ.. 'దాదాపు 40 ఏళ్ల తర్వాత మళ్ళీ కమల్ హాసన్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభూతినిస్తోంది. చివరిసారిగా మేమిద్దరం 1985లో 'గిరఫ్తార్' సినిమాలో కలిసి నటించాం' అని రాసుకొచ్చారు. ఇక అమితాబ్ షేర్ చేసిన ఫోటోలలో ఇద్దరు స్టార్స్ ఆత్మీయంగా కౌగిలించుకోవడం, సరదాగా ముచ్చటించుకోవడం కనిపిస్తోంది. ఇందులో బిగ్ బీ తన అశ్వత్థామ గెటప్‌లో కనిపించబోతున్నాడు.

# కేరళ స్టోరీ మూవీపై హైకోర్టు విచారణ





ముందుగా కోర్టులో చిత్ర ప్రదర్శనకు ఆదేశం 'ది కేరళ స్టోరీ 2' విడుదలకు ముందు కోర్టులో ప్రదర్శించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. ఈ సినిమాలో కేరళను తప్పుగా చూపించారని ఆరోపణలు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయనే రాష్ట్ర ప్రజల ఆందోళనలను విస్మరించలేమని కోర్టు పేర్కొంది.ఈ సినిమా సెన్సార్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టులు సాధారణంగా సినిమాలకు సంబంధించి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకోదు. కానీ.. ఈ సినిమా టైటిల్‌లో కేరళ రాష్ట్రం పేరు ఉపయోగించారని ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు అంగీకరించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 25న 'ది కేరళ స్టోరీ 2'ను కోర్టులో ప్రదర్శించాలని ఆ తర్వాతే దీని సెన్సార్ విషయంలో నిర్ణయం తీసుకోగలమని తెలిపింది. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఇటీవల 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా రూపొందింది 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'. టీజర్, ట్రైలర్లు విడుదలయ్యాక ఈ మూవీ కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై స్పందించారు. ఈ సినిమాపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. దీన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కానుంది.

# మీనాక్షి చౌదరిని వారు వదలరా..




సినిమా ఇండస్ట్రీలో ఏదైనా ఒక బ్యానర్లో ఒక హీరో నటించి మంచి విజయాన్ని అందుకున్నాడు అంటే, వారి బ్యానర్లో మరికొన్ని సినిమాలు రావడానికి చాలా అవకాశాలు ఉంటాయి. ఒకే బ్యానర్లో హీరోయిన్లు కూడా ఒకటి, రెండు సినిమాలు నటించడం అనేది సర్వసాధారణమైన విషయం. కానీ ఒక హీరోయిన్ మాత్రం ఒకే బ్యానర్లో వరుసగా సినిమాలు చేస్తుంది. ఇప్పటివరకు తక్కువ కాలంలోనే ఆ నటి ఒక బ్యానర్లో మూడు సినిమాలు చేస్తే, మూడు విజయాలను సాధించాయి. ఇక ఆ హీరోయిన్ అదే బ్యానర్లో నాలుగవ సినిమా కూడా చేసే అవకాశాలు ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల నుండి సమాచారం అందుతుంది. ఇంతకు ఆ బ్యూటీ ఎవరు అనుకుంటున్నారా? ఆమె మరెవరో కాదు మీనాక్షి చౌదరి. ఈమె సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్లో వరుసగా సినిమాలు చేస్తుంది. మొదటగా సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్లో ఈ బ్యూటీ 'గుంటూరు కారం' అనే చిత్రంలో నటించింది. ఈ సినిమా పర్వాలేదు అనే స్థాయి సక్సెస్ను సొంతం చేసుకుంది. ఈ సినిమాలో ఈమెది చిన్న పాత్ర. ఆ తర్వాత ఈమె ఇదే బ్యానర్లో 'లక్కీ భాస్కర్' అనే చిత్రంలో నటించింది. ఇది సూపర్ విజయాన్ని సొంతం చేసుకుంది. అలాగే ఇందులోని మీనాక్షి పాత్రకు మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా ఈమె ఈ బ్యానర్లో 'అనగనగా ఒక రాజు' అనే సినిమాలో నటించింది. ఈ మూవీ ఈ సంక్రాంతికి విడుదలై మంచి సక్సెస్ను అందుకుంది. ఇలా ఇప్పటికే ఈ బ్యానర్లో మూడు సినిమాల్లో నటించి మూడింటితో విజయాలను అందుకున్న ఈ హీరోయిన్కి ఇదే బ్యానర్లో నాలుగో అవకాశం కూడా దక్కే ఛాన్సెస్ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సితార సంస్థ వారు కార్తీతో ఓ సినిమా చేయడానికి రెడీ అయ్యారు. ఇందులో హీరోయిన్ పాత్ర కోసం భాగ్యశ్రీ బోర్సే మరియు మీనాక్షి చౌదరిని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ బ్యూటీ సితార బ్యానర్లో నటించినట్లు అవుతుంది.

# వారణాసి కోసం జార్జియాకు మహేశ్ బాబు



సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కథను కె.వి. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్. కాంచి అందిస్తుండగా, మాటలను దేవ కట్టా రచిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. సినిమాలో మహేశ్ బాబు ద్విపాత్రాభినయం చేయనున్నారని సమాచారం. 'రుద్ర'గా శక్తివంతమైన యోధుడిగా, అలాగే పౌరాణిక ఎపిసోడ్‌లో 'రాముడు'గా దర్శనమివ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకినీ' పాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల పరిచయంతోనే సినిమాపై అంచనాలు గరిష్ట స్థాయికి చేరాయి. హైదరాబాద్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన యూనిట్, తదుపరి షెడ్యూల్ కోసం జార్జియాకు వెళుతున్నారు . ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే అడ్వెంచర్ ఎపిసోడ్‌లను విదేశీ లొకేషన్లలో తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. అయితే జార్జియాకి వెళుతున్న మహేష్ బాబుకి భార్య నమ్రత, కూతురు సితార సెండాఫ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇదిలా ఉంటే గ్రాండ్ యాక్షన్ బ్లాక్స్, భారీ సెట్స్ ఈ షెడ్యూల్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయిందని రాజమౌళి వెల్లడించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది.

# జోరు మీదున్న కిరణ్ అబ్బవరం



టాలీవుడ్‌లో సక్సెస్ ఒక్కటి పడితే హీరోల మార్కెట్ విలువ ఎలా పెరుగుతుందో మరోసారి చర్చకు దారితీసింది. యువ హీరో కిరణ్ అబ్బవరం. వరుసగా మంచి విజయాలు అందుకుంటూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఫుల్ క్రేజ్‌ను ఆస్వాదిస్తున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల వచ్చిన 'క', 'కె ర్యాంప్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు సాధించడంతో కిరణ్ అబ్బవరం మార్కెట్ గణనీయంగా పెరిగిందని సమాచారం. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే కథలు, అందులో కామెడీ ఎమోషన్ సెంటిమెంట్ మేళవింపుతో ఆయన ఎంచుకునే స్క్రిప్ట్లు నిర్మాతలకు నమ్మకం కలిగిస్తున్నాయం టున్నారు. కిరణ్‌తో సినిమా చేస్తే మినిమమ్ గ్యారెంటీ' అన్న భావన కొందరు నిర్మాతల్లో ఏర్పడిందని ఇండస్ట్రీ టాక్. దీంతో ఆయనకు భారీ ఆఫర్లు వస్తున్నాయని ప్రచారం. తాజా సమాచారం ప్రకారం, కిరణ్ అబ్బవరం ప్రస్తుతం ఒక్కో సినిమాకు దాదాపు రూ.12 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటున్నారట. ఇటీవల ఓ ప్రముఖ నిర్మాణ సంస్థతో కుదిరిన ఒప్పందంలో కూడా ఇదే స్థాయిలో పారితోషికం తీసుకున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. 'కె ర్యాంప్' తర్వాత కిరణ్ అబ్బవరం మరో రిఫ్రెషింగ్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ప్రస్తుతం ఆయన 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తున్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787